చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు	అ.	పై
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

31939

భారతి సచిత్ర మాసపత్రిక
* చందా వివరములు *

సంవత్సరం చందా ...	12	0	0
అర్ధ సంవత్సర చందా ...	6	8	0
విడిప్రతి ...	1	0	0

మేనేజరు, భారతి,
మద్రాసు-1.

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 215 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 8-11-1956 Reg. No.M. 1118 6 పేజీలు 1 అణా

ఈజిప్టు పైబ్రిటన్ ఫ్రాన్సుల దండయాత్రల విరమణ

యుద్ధాన్ని నిజంగా ఆపినట్లు దాఖలాలు లేవని ఈజిప్టు ప్రకటన

శినాయ్ విడిచివెళ్లడానికి ఇజ్రేల్ నిరాకరణ: బ్రిటన్ హెచ్చరిక

లండన్, నవంబరు 6 : ఈజిప్టులో మంగళవారం సరిగా అర్ధరాత్రి మొదలు-అంటే సూయజ్ కాలువ ప్రాంతంపొడుగునా ఆక్రమించుకున్నాక,-యుద్ధం విరమించాలని బ్రిటన్, ఫ్రాన్సులు తమ సైన్యాలకు ఆజ్ఞ ఇచ్చినట్లు సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డు న్యూయార్కులోనూ, బ్రిటిష్ ప్రధాని శ్రీ ఈడెన్ కామన్సుసభలోనూ ప్రకటించారు.

బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలనుకూడా వెంటనే ఈజిప్టునుంచి వంపివేసే షరతుపై యుద్ధవిరామానికి అంగీకరించినట్లు ఈజిప్టు ప్రభుత్వం ప్రకటించి, పైగా మంగళవారం అర్ధరాత్రి కాదుగదా, ఆ తరవాత 8 గంటల వరకూ కూడా బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు యుద్ధం ఆపిన సూచన లేవీ కానరాలేదనీ, సయిద్ రేవులో ఇంకా వీధివీధినా, ఇంటింటా పోరాటం సాగుతున్నదనీ ఈజిప్టు అధికారులు ప్రకటించారు.

యుద్ధవిరామానికి సమ్మతి మూ బ్రిటన్ ఫ్రాన్సులు కొన్ని షరతులు విధించాయి సూయజ్ కాలువలో రవాణా కేర్పడిన ప్రతిబంధకాలను తొలగించే కార్యక్రమం వారే పూర్తి చేస్తాయట. పశ్చిమాసియాలో అరబ్ ఇజ్రేల్ రాజ్యాల మధ్య శాంతి నెలకొనడానికి బలాన్ని సమితి ముందుగా కూర్చి, శాంతికి తగు ఏర్పాట్లు చెయ్యాలిట.

ఐక్యరాజ్యసమితి ఆదేశం ప్రకారం బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలను ఈజిప్టునుంచి వెంటనే ఉపసంహరిస్తారా అనే ప్రశ్నకు మాత్రం బ్రిటిషు ప్రధాని శ్రీ ఈడెన్ జవాబివ్వలేదు. పైగా సమితి స్థాపించే అంతర్జాతీయ దళంలో ఏయే రాజ్యాలసైన్యాలు వుండాలో మొదలైన వివరాలన్నిటిని ఇంకా చర్చించడం అవసరం అని శ్రీ ఈడెన్ అన్నారు.

తమ సైన్యాలను సూయజ్ కానివ్వాలంటూ ఈజిప్టును ఆజ్ఞాపించిన వారం రోజుల్లో ఈ యుద్ధ విరామం ఏర్పాటయింది

మంగళవారం ఉదయం బ్రిటిషు ఫ్రెంచి కమాండో దళాలు, అంతకు ముందు పెరాచూట్ దళాలు వచ్చి సయిద్, పూవ్ద్ రేవులను ఆక్రమించుకున్నట్లు సైప్రస్‌లోని వారి సైనిక కార్యాలయం ప్రకటించింది.

బ్రిటిష్ బోంబుల దురాక్రమణను ఉపయోగంపలసైనా పరే అంచి చెయ్యగలరని రష్యా ప్రధాని హెచ్చరించడం, పశ్చిమాసియాలో రష్యా జోక్యంచేసుకుంటే ప్రతిఘటించగలరని అమెరికా ఎదురు చెదిరించడం, మూడో ప్రపంచయుద్ధానికి ఇది నాందికాబోలని సర్వజేరాలు ఆందోళన చెందడం, బ్రిటన్ ఫ్రాన్సు అమెరికాల సంప్రదింపులు, వీటితో నవంబరు 6 వ తేదీ మంగళవారం లోజంతా ప్రపంచం అట్టుడికినట్లుడికి పోయింది

మూడో ప్రపంచయుద్ధాన్ని నివారించడానికి రష్యా, అమెరికా బ్రిటన్, ఫ్రాన్సు, భారత కిళాలల రాజ్యాధినేతలు శ్రమపడుతూ కాలాలని స్విట్జర్లండ్ శేలద్ద సమాఖ్య విజ్ఞప్తిచేసింది

అమెరికాను, ఆసియా ఆఫ్రికా రాజ్యాలను సైనిక సహాయం, ఆయుధ సహాయం ఇవ్వకూడదని నిన్న ఈజిప్టు విజ్ఞప్తిచేసింది

నిన్న ఉదయం బ్రిటిష్ ఫ్రెంచి కమాండు దళాలు సయిద్, రేవులో దిగాయి. సయిద్, పూవ్ద్ రేవులను పూర్తిగా ఆక్రమించుకున్నట్లు బ్రిటిష్ ఫ్రెంచి సంయుక్త సైనిక కార్యాలయం ప్రకటించింది కాని సయిద్ రేవులో వీధి వీధినా తీవ్రపోరాటం సాగుతున్నదని ఈజిప్టు ప్రకటించింది

విమానదాడులు బాంబు ప్రయోగాల మాదిరిగా సమితిలో బ్రిటన్ ఫ్రాన్సులు చేసిన ప్రకటన అబద్ధమనీ, మంగళవారం పొద్దుకాలం కూడా కైరోపైనా, సయిద్ రేవుపైనా, ఇతర కేంద్రాలపైనా బాంబులు విస్తారంగా ప్రయోగించారనీ, సయిద్ రేవులో వీధుల్లో నెత్తురు ప్రవహిస్తున్నదనీ ఈజిప్టు అధికారులు తెలుపుతున్నారు

ఈ పరిస్థితులలో పరిగా అర్ధరాత్రివేళ బ్రిటన్ ఫ్రాన్సులు యుద్ధం విరమించడానికి సమ్మతించాయనే వార్తతో ప్రపంచానికి పెద్ద శెలవు తీరినట్లయింది

కాని సూయజ్ రేవును ఆక్రమించుకున్న బ్రిటన్ ఫ్రాన్సులు సమితి ఆదేశం ప్రకారం తమ సైన్యాలు పూర్తిగా ఈజిప్టునుంచి ఉపసంహరించుకుంటాయా లేదో తెలియగు

తక్షణం శినాయ్ ద్వీపకల్పంనుంచి ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించాలని బ్రిటన్ ఆదేశించింది కాని ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టేదీలేదని ఇజ్రేల్ జవాబిచ్చింది.

బ్రిటన్ ఫ్రాన్సులు తమ సైన్యాలు ఈజిప్టునుంచి అప్పుడే ఉపసంహరించకుండా, సూయజ్ ప్రాంతం ఆక్రమించుకుని ఉండడానికి ఇదొక మిషయేమో తెలియదు.

అసలు ఇప్పుడిప్పుడేసూయజ్ నుంచి బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు కదలబడడానికి ఈ క్రింది అంశాలు ఆధారమౌతున్నాయి.

1. సూయజ్ కాలువలో రవాణా పునరుద్ధరించే కర్తవ్యం తమపైనే ఉన్నట్లు, కాలువ భాగుచెయ్యడానికి వ్యయపడినట్లుతుందని బ్రిటన్ ఫ్రాన్సుల సమితి కార్యదర్శికి తెలిపాయి

2. ఇజ్రేల్‌కు బ్రిటన్ హెచ్చరిక, ఇజ్రేల్ నిరాకరణ.

3. యుద్ధవిరామంపై విప్పుడుమెద నిర్ణయాలు చెయ్యడానికి, పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి

(4 వ పేజీ 5 కాలం చూడుడు)

ఈజిప్టుపై యుద్ధం ఆపెయ్యడం కెదు

బుల్గానిన్‌కు ఫ్రెంచి ప్రధాని జవాబు

పారిస్, నవం 6 ఈజిప్టుపై శాంతి జరుపుతున్నది యుద్ధం కాదని ఫ్రెంచి ప్రధాని రష్యా హెచ్చరికకు జవాబిచ్చారు.

రాకెట్టు ప్రయోగించ గలరని చెదరించే హక్కు అధికారం రష్యాకు లేదని ఫ్రెంచి ప్రధాని శ్రీ మోలే శ్రీ బుల్గానిన్‌కు లేఖ వ్రాశారు పైగా మంగళరీలో రక్తపాతానికి కారకులైన వారికి ఈజిప్టుపట్ల జాలి చూపటం అవసరం అన్నారు

సమితిని గౌరవించాలి అంటే రష్యా ముందుగా హంగరీ సమస్యపై సమితి ఆదేశాన్ని మన్నించాలని హితవు చెప్పారు.

రష్యా హెచ్చరికకు సిరియా అధ్యక్షులు శ్రీ బుల్గానిన్‌కు కృతజ్ఞత తెలిపారు.

రష్యా చెదిరింపు ఉత్తుత్తి చెదిరింపుమాత్రం కాదని జపాన్ విదేశ మంత్రి వ్యాఖ్యానించారు.

150 మంది ఇజ్రేల్ సైనికుల మృతి

టెల్ అవీవ్, నవంబరు 6 : శినాయ్ ద్వీకల్పం, గాజా యుద్ధాలలో మొత్తం 150 మంది మాత్రమే ఇజ్రేల్ సైనికులు మరణించారనీ, 700 మంది గాయపడ్డారనీ, ఇజ్రేల్ అధికారులు ప్రకటించారు

మధ్యధరాకు అపార అమెరికన్ నౌకా బలం

న్యూ పోర్టు(రోడ్ ద్వీపం), నవంబరు 6 . మధ్యధరాసముద్రానికి 12 అమెరికన్ విధ్వంసక నౌకలు వెళుతున్నాయని నౌకాధికారి ఒకరు ప్రకటించారు.

అమెరికా అధ్యక్షుడుగా ఐసెన్‌హోవర్ ఎన్నిక

కానీ కాంగ్రెసులో ప్రతిపక్షానికే అధికస్థానాలు

న్యూయార్క్, నవంబరు 7 : అమెరికా అధ్యక్షుడుగా శ్రీ ఐసెన్‌హోవర్, ఉపాధ్యక్షుడుగా శ్రీ నిక్సన్ తిరిగి ఎన్నికయ్యారు. వీరిద్దరూ రిపబ్లికన్ పక్ష అభ్యర్థులే. ఐతే సెనేట్‌లోను, ప్రజాప్రతినిధుల సభలోను ప్రతిపక్షమైన డెమొక్రాట్ పక్షానికే అధికస్థానాలు వచ్చే సూచనలు ఉన్నాయి.

నిన్న జరిగిన ఎన్నికలలో 1952 లో జరిగినట్లే అధ్యక్షుపదవికి డెమొక్రాట్ పక్షం తిరుగు పోటీచేసిన శ్రీ స్టీవన్‌సన్ ఓడిపోయారు. ఈ ఎన్నికలలో ఈపక్ష అభ్యర్థిగా ఉపాధ్యక్ష పదవికి శ్రీ కెఫావర్ పోటీచేశారు. ఎన్నిక ఫలితం తెలియగానే తను ఓటమిని

ఐసెన్‌హోవర్

అంగీకరించి శ్రీ ఐసెన్‌హోవర్‌ను అభినందిస్తూ శ్రీ స్టీవన్‌సన్ తంతి పంపారు

సెనెట్‌లోను, ప్రజా ప్రతినిధుల సభలోను డెమొక్రాట్ పక్షానికే అధిక స్థానాలు వచ్చే సూచనలు ఉన్నాయి. ఒకవేళ ఈసూచనలే నిజమైతే, అధ్యక్షుని ఎన్నికలలో కాంగ్రెసులో ప్రతిపక్షానికి బలం చేకూరడమన్నది ఇదే మొదటిసారి కాకుండి. అధ్యక్షుని ఎన్నిక కాలపు సంవత్సరాల కొకమారు, కాంగ్రెసు ఎన్నికలు రెండు సంవత్సరాల కొకమారు జరుగుతాయి ఐతే అధ్యక్షుని ఎన్నికలతో పాటు జరిగే ఎన్నికలలో ఇంతవరకూ అధ్యక్షుని పక్షానికే కాంగ్రెసులో విజయం చేకూరేది కాని ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి తారుమారు అయ్యేటట్లు కనిపిస్తోంది. 1952 అధ్యక్షుని ఎన్నికలలో రిపబ్లికన్ పక్షానికి కాంగ్రెసులో ఎక్కువ స్థానాలు వచ్చాయి కాని రెండేళ్ల తరువాతి 1954 లో జరిగిన కాంగ్రెసు ఎన్నికలలో డెమొక్రాట్ పక్షం నెగ్గింది. ఇంగుపల్ల ఈ సంవత్సరం కలిగిన ఫలితం శ్రీ ఐసెన్‌హోవర్ వ్యక్తిగత విజయమే కాని, రిపబ్లికన్ పక్ష విజయం కాదని స్పష్టం కావొచ్చు.

శ్రీ ఐసెన్‌హోవర్ వయస్సు ఇప్పుడు 66 సంవత్సరాలు



నిక్సన్

క్రిందటి ఎన్నికలలోలాగా ఈ ఎన్నికలలో ఎక్కువఓట్లు ఈయనకు వచ్చాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభం అయిన దగ్గరనుండీ శ్రీ ఐసెన్‌హోవర్ గెలిచే సూచనలు కనుపించాయి. లెక్కింపు జరిగేకొద్దీ, ఇదే రకం మధ్యగల లేదాకూడా అధికమైంది

ఐతే ప్రస్తుత పరిస్థితిలో శ్రీ ఐసెన్‌హోవర్ జయం పొందడం అన్నది ఎవ్వరికీ ఆశ్చర్యంగా లేదు. ఎందుచేత నంటే, సూయజ్ కాలువలో బ్రిటన్ ఫ్రాన్సుల దురాక్రమణను ఆపడానికి నిశ్చయించుకున్నవని రష్యా హెచ్చరించడంవల్ల తృతీయ ప్రపంచయుద్ధం రాగలదేమోనని ప్రతి వారూ భయపడ్డారు ఒకవేళ యుద్ధమే సంభవిస్తే కమాండర్ గా ఐసెన్‌హోవర్‌కు గల అనుభవం అమెరికాకు ఎంతో ఉపయోగపడగలదని భావించారు ఎన్నికలు జరిగే ముందురోజునే రష్యా హెచ్చరిక [illegible] బ్రిటన్ ఫ్రాన్సుల పోరాటమూ సంభవించడంవల్ల ఐసెన్‌హోవర్‌కు ఆనకోని విజయం కలిగిందని అనుకొంటున్నారు మొదట బ్రిటన్ ఫ్రాన్సు సర్వలను ఖండించిందువల్ల గౌరవం నిలబడిందనీ, శాంతి కూర్చుకున్నా ఎన్నికలు జరిగేవరకూ ఆ విధానాన్ని అవలంబించడంవల్ల కూడా ఈ విజయం లభించిందనీ పరిశీలకులు తలుస్తున్నారు ఐతే, ఐసెన్‌హోవర్ శాంతికాంక్ష అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత ఋజువు చేసికోవలసి ఉందని అంటున్నారు.

ఐసెన్‌హోవర్ కృతజ్ఞత

అధ్యక్షుపదవికి తిరిగి ఎన్నుకొన్నందుకు ఐసెన్‌హోవర్ కృతజ్ఞత తెలియజేస్తూ తన శక్తికొలది అమెరికనులకు సేవ చేయగలననీ, ప్రపంచశాంతికి కృషి చేయగలననీ మాట యిచ్చారు

తన ఓటమిని అంగీకరిస్తూ, ఐసెన్‌హోవర్‌కు శ్రీ స్టీవన్‌సన్ పంపిన తంతిలో ఇలా తెలిపారు "మీరు ఎన్నికలలో విజయం సాధించడమే కాక అమెరికా ప్రజల విశ్వాసాన్నికూడా పొందారు ఈ రాత్రినుంచీ నేను డెమొక్రాట్‌ననీ, మీరు రిపబ్లికన్ అనీ విభేదాలు లేవు మనం అంతా అమెరికనులమే అధ్యక్షుపదవికి తిరిగి ఎన్నికైనందుకు మీకు నా అభినందనములు"

ఈ ఎన్నికలలో శ్రీ ఐసెన్‌హోవర్ అమెరికా అధ్యక్షపదవి నిలుపుకోవాలనుకున్న సంవత్సరాల పాటు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలలో ఇప్పటివరకూ ఐసెన్‌హోవర్‌కు వేలకొలది ఓట్లు అధికంగా వచ్చాయి ఐతే ఓట్లఫలితం మాత్రం పూర్తిగా తెలియలేదు.

యుద్ధ విరామానికి బ్రిటన్ ఫ్రాన్సుల అజ్ఞ

అమలు జరగలేదని కైరో వార్త

న్యూయార్క్, నవంబరు 7 : సరిగ్గా నిన్న అర్ధరాత్రికి ఒక్క నిమిషం ముందు పోరాటం ఆపివెయ్యాలని బ్రిటన్ ఫ్రాన్సులు ఈజిప్టులోని తమ సైన్యాలకు ఆజ్ఞ యిచ్చాయి. ఇప్పటికి చేరిన దళాలు చేరినచోటనే ఉంటాయికాని, ఇంక ముందుకు వెళ్ళరని బ్రిటిషు ప్రధాని శ్రీ ఈడెన్ నిన్నరాత్రి పార్లమెంటులో ప్రకటించారు

అయితే ఇప్పటికి చేరినదికాక, ఇంక అదనంగా సైన్యాలను సయిద్ రేవుకు పంపకుండా ఆపుతారా అని శ్రీ గైట్‌స్కెల్ ప్రశ్నించగా శ్రీ ఈడెన్ స్పష్టంగా జవాబివ్వలేదు.

సూయజ్ వశమైనదని ఫ్రెంచి ప్రకటన

సయిద్‌లో తీవ్రపోరాటంసాగుతోందని కైరోవార్త

పారిస్, నవంబరు 7 : సూయజ్ కాలువ తీరప్రాంతం యావత్తు ఆక్రమించుకున్నట్లు ఫ్రెంచి దేశరక్షణశాఖ ప్రకటించింది

సయిద్ రేవు నగరంలో తీవ్రపోరాటం ఇంకా సాగుతున్నదనీ, నిన్న సయిద్, పువద్ రేవులపై బ్రిటిష్ ఫ్రెంచి విమానాలు బాంబుల వర్షం కురిపించాయనీ, సయిద్ వీధుల్లో నెత్తురు ప్రవహిస్తున్నదనీ కైరో అధికారులు ప్రకటించారు.

యుద్ధం విరమించినట్లు బ్రిటన్, ఫ్రాన్సులు చేసిన ప్రకటన అబద్ధంఅనీ, తెల్లవారుజాము 3 గంటలకుకూడా ఇంకా పోరాటం సాగుతున్నదని కైరో తెలుపుతోంది.

నిన్న రాత్రి బ్రిటిషు ఫ్రెంచి సంయుక్త కార్యాలయం ప్రకటన ప్రకారం ఫ్రెంచి పెరాచూట్ దళాలు పువద్ రేవును ఆక్రమించుకొని దక్షిణ దిశగా పురోగమిస్తున్నాయి.

కాని ఇవాళ ఉదయం ప్రకటన ప్రకారం బ్రిటిషు ఫ్రెంచి సైన్యాలు అర్ధరాత్రివేళకే సూయజ్ కాలువ పొడుగునా తీర ప్రాంతాన్ని, సర్వకర్మాగారాలతోసహా స్వాధీనపరచుకొన్నారు.

నిన్న ఉదయం సయిద్ వద్ద బ్రిటిష్ కమాండో దళాలు దిగాయి.

నౌకలనుంచి సయిద్ వద్దా, పువద్ వద్దా కూడా టాంకులు, మరఫిరంగులు దింపి పురోగమిస్తున్నారు.

సయిద్ రేవు జనగళ్ళు స్వాధీనమైపోయిందనీ అక్కడ ఆక్రమణం బహుకొద్దిగా సంభవించిందనీ బ్రిటిషు ఫ్రెంచి కార్యాలయాలు ప్రకటిస్తే తీవ్రపోరాటం సాగుతోందనీ, బ్రిటిషు ఫ్రెంచి దళాలు అదనంగా దిగకుండు ఈ రెండు నగరాలపైనా బాంబులవర్షం కురిపించారని కైరో ప్రకటించింది.

ఈజిప్షియన్ సైనికులు సయిద్ నగరంలో ఇల్లిల్లూ ఒక కోటగామార్చి పోరాడుతున్నాయని ప్రకటించింది

సయిద్ రేవు ఆక్రమించుకొని, వెంటనే సూయజ్ కాలువలో ఆటంకాలు తొలగించడంకూడా ప్రారంభించారని ఇవాళ ఉదయం బ్రిటిష్ ఫ్రెంచి ప్రకటన తెలుపుతోంది

మంగళవారం రాత్రి సయిద్ వద్ద పోరాటం కొద్దిగా జరిగిందికాని అనేమంత తీవ్రయుద్ధం కాదనిఈ ప్రకటన వివరించింది.

ఈజిప్షియన్ విమానదాడులు

నికోషియా, నవం 6 సయిద్ రేవు వద్ద జరుగుతున్న విమానాశ్రయంపై ఈజిప్షియన్ యుద్ధవిమానాలు దాడిచేశాయని బ్రిటిష్ వైమానికులు తెలుపుతున్నారు

కైరో, అలెగ్జాండ్రియా, ఇస్మైలియాలవద్ద ఈజిప్టుసేనలు పోరాటానికి చిన్న కందకాలూ అవీ తవ్వి సిద్ధపడుతున్నారు.

నిన్న సాయంకాలం చీకటిపడే సమయానికి కైరోపై దాడిజరిగింది.

సయిద్ రేవులో నీటి సరఫరాని బ్రిటిష్ ఫ్రెంచి సైనికులు స్తంభింపచేశారట.

ఈజిప్షియన్ల స్థైర్యం

కైరో నగరం పోలీస్ గ్రాడ్‌గా మారిపోయినా పరే, ఈజిప్షియనులు శత్రువులను పారాడితీరతారని అధ్యక్షుడు శ్రీ నాసర్ అమెరికా రాయబారితో చెప్పారని న్యూయార్కు టైమ్సు కైరో విలేకరి వ్రాస్తున్నాడు

ఒక వంక బ్రిటిష్‌బాంబులు భయంకరంగా కంపింప చేస్తూవుంటే, కైరో నగరంలో ప్రజల స్థయిర్యం ఆశ్చర్యకరంగా ఉందని ఈ విలేకరి తెలుపుతున్నాడు పైనుంచి బాంబులు పడుతూవుంటే, కార్మికులు ఉద్యోగులలక్ష్యపెట్టకుండా వీధులలో తమ తమ పనులపై నిశ్చింతగా వెడుతూనే ఉన్నారు దుకాణదార్లు వ్యాపారం మామూలుగానే సాగిస్తున్నారు.

కైరో పత్రికలు వ్యంగ్య చిత్రాలు ప్రచురిస్తున్నాయి.

హిట్లర్ వచ్చి ఈడెన్‌తో నగరంలో తనకు మిత్రుడు లేని లోటు తీర్చడానికి రమ్మని ఆహ్వానిస్తున్నటు ఒక చిత్రం, ప్రపంచమంతా ఈజిప్టుకు అండగా నిలిచినట్లు ఒక చిత్రం ఇలా ప్రచురిస్తున్నాయి.

జోర్డాన్‌లో సౌదీ అరేబియా సేన

న్యూఢిల్లీ, నవంబరు 6 : సౌదీ అరేబియా సైన్యం కూడా జోర్డాన్ ప్రవేశించిందని వార్త చేరింది

పాశ్చాత్యులతో అరబ్ రాజ్యాల తెగతెంపులు

కైరో, నవంబరు 7: సౌదీ అరేబియా నిన్న బ్రిటిష్ ఫ్రాన్సులతో రాయబారసంబంధాలను తెంచుకుంది

పైగా తన దేశంనుంచి పాశ్చాత్యులకు పెట్రోలో సరఫరా స్తంభింపచేసింది

ఆస్ట్రేలియాతో ఈ జిప్టు రాయబారాలు నిలిచిపోయేటట్లు చేసుకొంది.

జోర్డాన్ సైన్యంలో పనిచేస్తున్న బ్రిటిష్ ఉద్యోగులందరినీ బ్రిటన్ స్వదేశం వచ్చెయ్యాలని ఆజ్ఞ ఇచ్చింది

విరమించ లేదు

ఈజిప్టు ప్రతినిధి ప్రకటన

న్యూయార్కు, నవంబర్ 7: ఈజిప్టులో యుద్ధం విరమించాలని ఆజ్ఞ ఇవ్వనే లేదనీ, సయిద్ రేవు వద్ద తీవ్ర పోరాటం సాగుతున్నదనీ, సమితిలోని ఈజిప్టు ప్రతినిధి శ్రీ హామ్ షైల్డ్‌కు తెలియపరిచారు.

పైగా విమానదాడులు, బాంబు ప్రయోగాలు నిన్న నిలిపి వేసినట్లు బ్రిటన్ ఫ్రాన్సులు చేసిన ప్రకటన అబద్ధం అనీ, నిన్నకూడా పగలు, రాత్రి కైరో, అలెగ్జాండ్రియా, ఇస్మైలియా, సూయజ్, సయిద్ నగరాలపై విమానదాడులు బాంబు ప్రయోగాలు జరిగాయనీ వీరు ప్రకటించారు

సయిద్ రేవుపై నౌకలు ఫిరంగులను, విమానాలు బాంబులను విస్తారంగా ప్రయోగించాయని కైరోలోనిఈజిప్షియన్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

తెలవారుజాము మూడు గంటల వేళకు కూడా సయిద్ రేవు నగరంలో వీధి వీధినా, ఇంటింటా పోరాటం సాగుతోంది.

సూయజ్ కాలువ తీరం యావత్తూ ఆక్రమించుకున్నట్లు ఫ్రెంచి దేశరక్షణశాఖ ప్రకటించింది.

అమెరికా సైనిక సహాయం

ఈజిప్టు విజ్ఞప్తి

వాషింగ్టన్, నవంబరు 6 సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిష్ ఫ్రెంచి దురాక్రమణను ప్రతిఘటించడానికి సైనిక యుద్ధసామగ్రిని పంపవలసిందని ఈజిప్టు అమెరికన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మానవచరిత్రలో అమూల్య అధ్యాయాలు అంకితంచేసే ప్రయోగం ఆసన్నమైందని, మానవజాతి అరాచకం అటవికస్థితికి దిగజారిపోతోంది. బ్రిటన్ ఫ్రాన్స్ ఇజ్రేల్ కలిసి ద్రోహంచితితో ఈజిప్టుపై దాడుతున్నాయి. మానవజాతి గౌరవప్రతిష్ఠలను కాపాడ్డానికి భవిష్యత్తుపట్ల విశ్వాసం కల ప్రతి వారూ మానవస్వేచ్ఛపట్ల మమతతో ముందుకువచ్చి సహాయపడాలి ప్రపంచంలో విజృంభిస్తున్న గుమ్మకక్షులలో ఈజిప్టు తుదివరకూ ఎదిరించి పోరాడుతుంది అని ఈ విజ్ఞప్తిలో ఈజిప్టు ప్రకటించింది.

యుద్ధం ఆగలేదా?

వార్తలు ప్రకటించడంలేదు

లండన్, నవంబరు 7: నిన్న అర్ధరాత్రి యుద్ధ విరామానికి ఆజ్ఞ ఇచ్చారని చెప్పబడుతున్నది మొదలు, పోరాటం స్థితిగతులను గురించి కూడా ఏ రకం యుద్ధం నెలకొనిన అధికార ప్రకటన కూడా ఇవాళ వెలువడలేదు.

యుద్ధం ఆపినట్లు ఎక్కడా తమకు కనిపించడంలేదని ఈజిప్టు అధికారి ఒకరు అన్నారు.

సూయజ్ అంతా ఆక్రమించుకున్నారనీ, కాలువ ప్రాంతంలో ఈజిప్షియన్ సైన్యాన్ని పూర్తిగా నిర్మూలించేశారనీ ఫ్రెంచి ప్రభుత్వం ప్రకటించిందే కాని, మన్యా కూర్గులో ఉన్న ఇస్మైలియా కూడా ఇవాళ ఇంకా ఆక్రమించుకున్నట్లు కనబడదు.

బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు వెంటనే ఈజిప్టునుంచి వెళ్ళిపోయే మరకు పైనే కైరో ప్రభుత్వం యుద్ధ విరమణకు సమ్మతించింది. అంటే పోరాటం ఇంకా ఆఖరవలేదని కొందరు భావిస్తున్నారు.

కలహాలను కట్టిపెట్టండి

ఢిల్లీ, నవంబరు 6: ఈజిప్టులో యుద్ధవిరమణ వార్త అర్ధరాత్రి ఆకస్మాత్తుగా వచ్చింది ఈ వార్త ఇంకా కొంచెం సేపటికి వస్తుందనగా ప్రధాని శ్రీ నెహ్రూ ఈ క్రింది ప్రకటన చేశారు "తరవాటి యుద్ధ పరిస్థితులను బట్టి మనకే అగ్వాస్త్రాలను వినియోగించే ప్రశ్నయంకూడా వస్తుందేమో అని పిస్తున్నది."

"ఈ దేశంలోని ప్రజలందరూ కలిసి కట్టుగా సమైక్యంగా వ్యవహరించవలసిన సమయం వచ్చింది. బుల్లి బుల్లి తగాదాలు చిన్న చిన్న విషయాలపై వాదోపవాదాలకు ఇక అవకాశంలేదు. అవధిలంగల జాతిగా క్రమశిక్షణతో దూరదృష్టితో మనస్సులనూ, చిక్కులనూ మనం ఎదుర్కోవాలి."

"అనేక ప్రదర్శనల వ్యవహారానికి ఇక స్వస్తి చెప్పవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను మనకు గురుతర కార్యభారం ఉన్నది. అందుకు మనం సిద్ధం కావాలి. ముఖ్యంగా మనకు ఇష్టంలేని విధానాలను అనుసరించే విదేశీ రాయబార కార్యాలయాలవద్ద ప్రదర్శనలు జరపవద్దని ప్రజలను కోరుతున్నాను"

"వ్యక్తిగతంగా మనం ఎవరికీకూడా వ్యక్తిరేకులంకాదు కార్య విధానాలపట్లనే మన వ్యతిరేకత. ప్రధానంగా మనకు ఇష్టం లేని విధానాలను అవలంబించే దేశాలకు చెందిన వ్యక్తిపట్ల మనం చాలా మర్యాదగా వ్యవహరించాలి ఒకనిపట్ల జాలిపడి చిన్నప్పుడు జాతి అనుసరించవలసిన హుందా అయిన పద్ధతి అది."

"కాబట్టి ప్రజలు తమ అభిప్రాయాలను ప్రకటించవచ్చు. బహిరంగ సభలలో అభిప్రాయాలు ప్రకటించవచ్చు. కాని, ప్రదర్శనలు నడికిరావు. క్రమశిక్షణకు చెడుపు తెచ్చి జాతిని బలహీనంచేసే ప్రదర్శనలు నడికిరావు విపత్తును సక్రమంగా పరిష్కరించడానికి మన శక్తిసామర్థ్యాలూ, బుద్ధిబలమంతా అవసరం."

"ఈ అవకాశాన్ని వినియోగించుకుని ధరలు పెంచడం ఆపేది ప్రజలకూ దేశానికీ మహోపకారం చేయడం అవుతుందని వర్తకులనూ వ్యాపారస్థులనూ హెచ్చరిస్తున్నాను. ఇటువంటి విపత్తులో అటువంటి స్వార్థాలకు అవకాశం ఇవ్వరాదు అటువంటి పరిస్థితే ఏర్పడితే దాన్ని నివారించే ఏర్పాట్లు చేయవలసి వస్తుంది. అటువంటి విధి ఏమీ చేయ వీలు లేదు. అటువంటి పరిస్థితులు తీసుకురావని ఆశిస్తున్నాను"

"ప్రజలందరికీ ముఖ్యంగా భవిష్యత్తులో గురుతరబాధ్యతలను నిర్వహించవలసిన యువకులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

హంగరీలో హత్యాకాండ

రష్యా సహాయంతో రాజకీయ పోలీసుల 'మనుష్య వేట'

వియన్నా, నవంబరు 6 : హంగరీ రాజకీయ పోలీసులు అనేకులను నిర్విచక్షణగా ఉరితీసి వేస్తున్నారని, వారికి ఈ 'మనుష్య వేట'లో రష్యా సైనికులు తోడ్పడుతున్నారని, హంగరీనుంచి అనేకులు పారిపోయివచ్చి చెప్పుకున్నారు

విప్లవకారులు ఇంకా తమ ప్రతిఘటనను మానలేదు

రష్యా సైన్యం విమానాలు దాడులు చేస్తూనే ఉన్నాయి

గాయపడినవారు అనేకులు వీధుల్లో పడి మూలుగుతున్నారు వారికి ఎవరైనా సహాయంచేయడానికి, రష్యన్ సైనికుల వైఖరి ప్రతిబంధకమయింది.

విప్లవకారులు తమ రేడియో కేంద్రాలనుంచి ఇంకా ప్రసారాలు చేస్తూనే ఉన్నారు

బెర్లిన్, పారిస్, హేగ్ లేక్, బ్రస్సెల్స్ పట్టణాలలో అనేకులు యువకులు రష్యన్ గుర్తింపుపట్ల నిరసన తెలుపుతూ ఊరేగింపులు నడిపారు.

కొన్నిచోట్ల వీరి ప్రదర్శనలు మితిమీరి పోగా పోలీసులకు ఘర్షణపడక తప్పలేదు. ప్రదర్శకులు కమ్యూనిస్టు కార్యాలయాలపై తమ నిరసనలను తీవ్రంగా కేంద్రీకరించారు.

లక్సెంబర్గులో విద్యార్థులు అక్కడి రష్యా రాయబార కార్యాలయాన్ని చిందరవందరచేశారు రష్యారాయబారి కారులోనికి వేసిన ఒక గదిలో ఉన్నాడు పోలీసులు అయనను రక్షించారు.

యుద్ధ విరామానికి బ్రిటన్ ఫ్రాన్సుల అజ్ఞ

అమలు జరగలేదని కైరో వార్త

న్యూయార్క్, నవంబరు 7: సరిగ్గా నిన్న అర్ధరాత్రికి ఒక్క నిమిషం ముందు పోరాటం ఆపివెయ్యాలని బ్రిటన్ ఫ్రాన్సులు ఈజిప్టులోని తమ సైన్యాలకు ఆజ్ఞ యిచ్చాయి.

ఇప్పటికి చేరిన దళాలు చేరినచోటనే ఉంటాయికాని, ఇంక ముందుకు వెళ్ళరని బ్రిటిషు ప్రధాని శ్రీ ఈడెన్ నిన్నరాత్రి పార్లమెంటులో ప్రకటించారు

అయితే ఇప్పటికి చేరినదికాక, ఇంక అదనంగా సైన్యాలను సయిద్ రేవుకు పంపకుండా ఆపుతారా అని శ్రీ గైట్‌స్కెల్ ప్రశ్నించగా శ్రీ ఈడెన్ స్పష్టంగా జవాబివ్వలేదు.

యుద్ధం ఆగలేదా?

వార్తలు ప్రకటించడంలేదు

లండన్, నవంబరు 7: నిన్న అర్ధరాత్రి యుద్ధ విరామానికి ఆజ్ఞ ఇచ్చారని చెప్పబడుతున్నది మొదలు

స్కూల్ కాజీకోర్టు, మదరాసు
దావా నెం 6101/1956
వాది:-వి. లింగారెడ్డి & కో
ప్రతివాది -జి గంగన్న, శ్రీవాసపురం, కడప తాలూకా
రు 176-2-0 రాబట్టుకొనుటకు నిమిత్తమై వేసిన పై దావా 21-11-56 వ తేదిని 8 వ జడ్జీగారి ఎదుట వాయిదా పడినది గావున, ప్రతివాది ఆరోజున ఉ॥ 11 గం॥ హాజరుకావి పత్రములో పైదావా విచారింపబడి పరోక్షముగా తీర్మానింపబడగలదు
వి వెంకటరామయ్య వాదులతరపు వకీలు.

పెండరు నోటీసు

గుంటూరు జిల్లా పేళేరు గ్రామ పంచాయతికి యీ దిగువ తనపరచిన వస్తువులకు నీలు టెండర్లు ది 15-11-56 వ తేది సాయంత్రం 4 గంటల లోగా శ్రీ పంచాయతీ ప్రెసిడెంటుగారిచే గాని వారివల్ల నిర్నయింపబడిన మరి ఒకరిచే గాని తీసికొనబడును. వివరములు పంచాయతి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(1) రేపల్లె కారుమూరు రోడ్డు టు మూంగాని మంగమ్మ ఇంటివరకు కంకర రోడ్డు ఎస్టిమేటు మొత్తం రు 2800-0-0 డిపాజిట్టు రు 140 0-0.

(2) వోలేటి రోడ్డు టు రావుపుల్లయ్య గారి కంటె వరకు గల కంకర రోడ్డు ఎస్టిమేటు మొత్తం రు 2500-0-0 డిపాజిట్టు రు 125-0-0

(3) వీధి లైట్లకు కావలసిన లైటింగు పోలు డిపాజిట్టు రు 50-0-0.

పర్వూరి వెంకటవర్వయ్య గారు
ప్రెసిడెంటు 8 11-56.

ప్రకటన

మా టైర్ పోల్స్ వర్కింగు తాత్కాలిక డీలరుగా పనిచేస్తూ ఉండిన శ్రీ పి. నాగేశ్వరరావు, సత్యనారాయణపురం, గుడివాడ (ఆంధ్ర స్టేట్) గారికి 1956 సెప్టెంబరు 28 వ తేదీనుండి మా కంపెనీతో ఎట్టి సంబంధము లేదని ఇందు మూలముగా అందరకు తెలియ చేయుచున్నాము.

(సం) సేన్స్ మోటార్స్,
(దక్షిణ ఇండియా) లిమిటెడ్.,
పి. బి. నెం. 182, విజయవాడ

వధువు కావలెను

27 సం॥ వయస్సు గలిగి 20,000 విలువచేయు భూమిపతి గలిగిన చౌదరి బ్రహ్మచారికి 20 సం॥ల లోపు గల అందమయిన, చదువుకొనిన వధువు కావలెను. కమ్మవారయిన మంచిది. కట్నము అవసరం లేదు. వివరములకు వెంటనే ఈ దిగువ ఎడ్రసుకు వ్రాయవలెను. బాక్సు నెం 2204.
C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

కావలి డి॥ ముం॥ కోర్టు
ఓ. ఎస్. నెం 292/56.
వాది: గట్టుపల్లి వెంకటసుబ్బయ్య
ప్రతివాది: బొగ్గు వారాయణ.
బొగ్గు వారాయణ పోస్ట్ పోదిడ్డి గ్రామం, డోన్ తాలూకా.
వాది ప్రతివాది మీద ప్రోనోటు తాలూకు అసలు భాయిదాలు రు 1100 లు రాబట్టుకొనుటకు దావా తెచ్చినందుకు దావా నోటీసులు నిమిత్తం కోరునారు తేది 19 11 56 కు వాయిదా వేశారు. కాబట్టి, సదరు వాయిదా రోజు ప్రతివాది కోర్టుకు 10 గంటలకు హాజరై తనకుగల ఆక్షేపణలు తెలుపగోరెదను. లేనియెడల వాయిదా రోజు ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.
కేవూరు వెంకటసుబ్బయ్య
వాది వకీలు.

దక్షిణ రైల్వే, టెండరు నోటీసు

డిపార్టుమెంటువారిచే పడుపబడుచున్న యీ క్రింది కాకోహార ఫలహారశాలలకు ఈ క్రింద వివరించిన పరకులు సప్లయిచేయుటకై చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (టిటరింగ్ బ్రాంచి) దక్షిణరైల్వే, పార్క్ టౌన్ మద్రాసువారు వేరు వేరుగా సీలుకవర్లు నిర్ణీతఫారములో కోరుచున్నారు.

పరుస నెం	పరకు పేరు.	కాకోహార ఫలహారశాల పేరు.	1 సం॥రం కంట్రాక్టు ప్రారంభపు తేది
1.	పాలు, వెన్నతీసిన నెయ్యి	తంజావూరు, గూడూరు	21 1.57
2	పాలు	గుంటూరు	20-12 56
3	పాలు	మధుర	11-12.56

ప్రతి శాలకు అయిదు రూపాయలు వంతున స్వయంగా లేక పోస్టు ద్వారా గాని చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్క్ టౌన్, మద్రాసు-3 వారికి చెల్లించి, క్రింద సంతకం చేసినవారి ఆఫీసునుండి టెండరు ఫారము తీసికొనవచ్చును

టెండరు ఫారాలు మార్చుకోరాదు. వాటికై చెల్లించిన ధర వాపసు యివ్వరు. 16-11-56 తేది సా. 3 గంటలు దాటిన తర్వాత టెండరు ఫారాలు విక్రయింపబడవు. ప్రతిశాలకు వేరు వేరు టెండరు ఫారాలు వాడవలెను.

ప్రతి టెండరుకు కట్టవలసిన రు. 150 ల బయానా చెల్లింపు 21-11-56 తేదీ సా. 3 గంటలలోగా జరుగవలెను. టెండరులు పంపుటకు ఆఖరు తేది 26-11-56 టెండరులను 29-11-56 తేదీ సా. 3 30 గంటలకు తెరిచెదరు.

టెండరు ఫారమునకు చెలించు ధరకు, బయానా సొమ్ముకు చెక్కులు, పోస్టల్ ఆర్డరులు గాని, డిమాండ్ డ్రాఫ్టులు గాని అంగీకరింపరు. సొమ్ము చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 కు చెల్లించవలెను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి పంపి చెల్లింపులు నిరాకరించబడును

టెండరు ఫారములతోపాటు రాబడిపత్రం చెల్లించిన పర్తిఫికేట్ నిర్ణయించిన ఫారములో పంపవలెను. మిగిలిన వివరాలకు, టెండరు ఫారాలలో పేర్కొన్న నియమ నిబంధనలను చూసుకోవలసిందిగా కోరుచున్నారు.

మరి: పైన పేర్కొన్న కాకోహారఫలహారశాలలకు సప్లయి చేసే పాలు, వెన్న తీసిన నెయ్యి ధర, అప్పటికప్పుడే ఆరోజే చెల్లించబడును. అయితే, ఈ పద్ధతి పరకణకు లోనై ఉండును.

మద్రాసు 5.11 56 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

పంచాయతీఎన్నికలు

వివిధ పంచాయతీలకు దిగువ సభ్యులు ఎన్నికయ్యారు.

గుంటూరు

శ్రీయుతులు ఆర్. హనుమంతరెడ్డి, కె. కేశవప్ప, కంబడూరి అళ్వారప్ప, కె. గోవిందప్ప, బండారు తోటప్ప, శ్రీమతి గురికొని వెంకటమ్మ

అధ్యక్షుడు: శ్రీ ఆర్. హనుమంతరెడ్డి.

తోండంగి

సభ్యులు: శ్రీమతి కొలను రామమ్మ; అధ్యక్షుడు. శ్రీ రల్లి శాత

బువ్వనపల్లి

శ్రీయుతులు మందపక్క తాతయ్య, సంకు నాగయ్య, ముప్పాణేని వేమగిరి రావు, సంకు రామమూర్తి, కొట్టాడ అప్పన్న, దండుపాటి అప్పలస్వామి, మంచాల దొరయ్య

శిరివెళ్ల

శ్రీయుతులు ఎల్ అబుల్ రసూల్, ఎం. జి కలిపా హాజీ, ఖాజీ మహమ్మద్ పాషా, ఎస్ ఇబ్రహీమ్, ఎం పలుమ్ పాషా, కె. వి కొండయ్య, యామ గురప్ప, ముడిమేల నరసింహులు, పల్లె నాగన్న.

పెద్దబోదనం

శ్రీయుతులు ఇ బుచ్చిరెడ్డి, వి. బాలిరెడ్డి, దోగి ప్రకాశం, పెద్ద నాగాండ సన్నా, పవిపెంట వెంకటరెడ్డి, వంగలి వెంకటరెడ్డి, పవిపెంట పంచిరెడ్డి

చిన్నకందుకూరు

శ్రీయుతులు పాంబోగవ భూషణం, పి. కె. జోన్, పాంబ బెంజిమన్, హనుమంతరెడ్డి, బాల కొండా రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీమతి మరియమ్మ

గ్రామ మునసబు హత్యా నేరం

ముద్దాయిలకు శిక్షలు

ఒంగోలు, నవంబరు 5. రామకృష్ణయ్యను 1956 మే 28 వ తేదీన చంపిన నేరానికి మద్దులూరు గ్రామస్థులు ఎన్. వెంకటసుబ్బయ్య, ఎన్. వెంకటేశ్వర్లకు యావజ్జీవితి జైలుశిక్షను గుంటూరు అడిషనల్ సెషన్సుజడ్జి విధించారు. వి. మహాలక్ష్మమ్మకు పంబత్సరం కఠినశిక్ష, ఎన్. అదికేశుకు 2 సంవత్సరాల కఠినశిక్ష, ఎన్ శ్రీరాములుకు సంవత్సరం, ఎన్ వెంకటసుబ్బయ్యకు పంబత్సరం కఠినశిక్షలను విధించారు

ముద్దలూరు గ్రామమునసబును ముద్దాయిలు హత్యచేశారని నేరారోపణల ఆరోపణ 1956 మే 28 వ తేదీన అయిదవ ముద్దాయి ప్రభుత్వ పారంపోకు లోని పెట్టనుకొట్టి తీసుకు వస్తూండగా తిలారీతో గ్రామ మునసబు అడ్డగించాడు. కావిమీదట కొట్లాట జరిగింది. రామకృష్ణయ్య మరణించాడని నేరారోపణలు ఆరోపించారు

కావలెను

దుగ్గిరాల లో (గుంటూరుజిల్లా) ఆంధ్రపత్రిక, పచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతిబ్యాక్తిపై విక్రయించుటకు సబ్ ఏజెంటు కావలెను.

శ్రీ పన్నపనేని శ్రీరాములుగారు 5-11-1956 నుండి మా సబ్ ఏజెంటుగా లేరు
మే నేజరు, ఆంధ్రపత్రిక.

అభ్యుదయాన్ని సాధించుదాము

ముఖ్యమంత్రి వినతి

హైదరాబాదు, నవంబరు 6. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, యీ సాయంత్రం, మహబూబ్ కళాశాల విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ, "ఉపన్యాసాలు, ప్రసంగాలు చేసే కాలం పోయింది. ఇక అందరము నూతన విస్తృత రాష్ట్ర పురోభివృద్ధికి పడుములు బిగించి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైంది" అన్నారు.

మహబూబ్ కళాశాలవారు జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాల సందర్భము లో, యీ సభ యేర్పాటైంది. పరిశ్రమలు, కార్మిక, శాఖ మంత్రి శ్రీ బలూరి బసవరాజు అధ్యక్షతన వహించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తు, కొన్ని ఏళ్లబాలుగా కంటున్న కలలు నేడు యీ నేరి ఆంధ్ర ప్రాంతాలన్నింటికీ ఏకైక పరిపాలన ఏర్పడింది ఆంధ్ర రాష్ట్రము, ఏర్పడక పూర్వము రాయలసీమ కోస్తా జిల్లాల ప్రాంతీయ భేదాలు ఆంధ్రులలో ఉండేవి. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము విషయంలోకూడా మనలో విభేదాలుండేవి. కాని ప్రత్యేక రాష్ట్ర మేర్పడిన అనంతరము యీ విభేదాలు మసి పోయాయి.

"బాధ్యత మన అందరిపైన ఉన్నది. ఈ విషయంలో విద్యార్థులు ముందంజ వేసి ఇతరులకు మార్గదర్శకులు కావాలి మీ కళాశాలలో ఆంధ్రేతరులైన విద్యార్థులతో కలిసిమెలసి తిరుగుతూ, వారు ఏ ప్రాంతంలో ఉన్నాము అని అనుకోకుండా చూడండి

ప్రపంచం నేడు క్లిష్టస్థితిలో ఉన్నది. ఈ క్లిష్టస్థితికి సంబంధించిన విషయాలన్ని మీరు తెలిసినప్పుడే, భవిష్యత్తులో మీపై పడబోవు బాధ్యతలను సక్రమంగా నిర్వహించ గలుగుతారు. కేవలం మీ పాఠాలను బట్టి వేయడంతో నే తృప్తి పడడం పాక్షికం లేదు. ఉదాహరణకు ఈజిప్టు దగ్గుపై ఉన్నది. దీనిపై ఎందుకు చర్చ జరగకూడదు అట్లా అని మీరు రాజకీయ పత్రికలై పోవాలని నాఅభిప్రాయం కాదు ప్రస్తుతం దేశాన్ని, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీరు కూలంకషంగా చర్చించి అర్థంచేసుకోగలగాలి అన్ని కళాశాలల విద్యార్థులు, యీ విధంగా చర్చలు యేర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో, నాతోపాటు, నా సహచరులతోడ్పాటు, మీకు సంపూర్ణంగా లభిస్తుంది."

నేను హైదరాబాదులో గత కాలంగైదు రోజులుగా ఉంటున్నప్పటికి నాకేమీ కొత్త కనిపించడం లేదు. అందరికీ తెలుసు ముఖ్యాలే. అందరిలో ఆంధ్రత్వము తొంగిచూస్తున్నది అయినా మీ సమస్యలన్నీ, నేనింకా తెలుసుకోవలసి వున్నది. ఇందుకు కొంత వ్యవధి అవసరము. ఇవాళే మొదటిసారిగా మంత్రిపదం పరూపేళ కుయినది. మేము స్థిరపడే వరకు ఓపిక పట్టండి"

ఇంతకు ముందు విద్యామంత్రి శ్రీ పటాభిరామారావు మాట్లాడుతూ తెలంగాణాలో, విద్యావ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషిచేయవలసిన పంకలదం చేస్తుంది. ఈ సమయంలో అనేక గ్రంథాలు రచించిన చెల్లపల్లి రామారావుగారు స్మరణీయులు."

"జాయిస్ పేజాని రచించిన 'వృత్తరత్నాకరం' రామప్పచెరువు శిల్ప సృష్టికి మూలం రామభద్రాంబ, మధుర వాణి ప్రౌఢకావ్యాలు రచించారు. ఈవిధంగా సర్వశాస్త్రాలలో జగజట్టులయిన పండితులు తెలుగుగడ్డ మీద జన్మించి తెలుగుతల్లికి గొప్ప కీర్తిని సంపాదించిపెట్టారు"

తరువాతి "స్ఫూర్తి శ్రీ" ఆంధ్రభాషా సాహిత్యాలను ఈవిధంగా వివరించారు: "తెలుగు ద్రావిడభాషా కుటుంబంలో జన్మించింది. ఆర్యభాషా కుటుంబంలో పెంపు గాంచింది. గ్రంథస్థమైన కావ్యరచన తెలుగులో పన్నయతో ప్రారంభమైంది. పన్నయ మొదలెట్టింది భారతాంధ్రీకరణం కన్నడంలో పంపభారతం ఇంతకు పూర్వమే రచించబడ్డది. పన్నయభట్టు తిరువాతి 200 ల సంవత్సరాల వరకూ భారతాన్ని పూర్తిచేయడానికి ఎవరూ చేపట్టలేదు ఈమ్యూకాలంలో శివకవులు మతోద్వేగపరితములైన రచనలు చేశారు జానపదసరు అంటే వీరికి ఎక్కువ మక్కువ తిరవాతి సమయానికి అనుగుణమైన భారతాంధ్రీకరణం తిక్కన పూనుకొనడం జరిగింది. అరణ్యపర్వాన్ని పూరించాడు ఎఱ్ఱన పోతన భక్తి పారవశ్యంతో విరుపమానం తియ్యనితేనె, ఎనాజపాండిత్యం శ్రీనాథుని సైమధం కాశీఖండం పేరెన్నికగన్నవి ఇంతవరకూ జరిగిన రచనలు అనువాదములే అయినప్పటికీ మూలానికు వన్నె తెచ్చాయి రాయలయ సానం గొప్ప కళాక్షేత్రం. అక్కడ మనచరిత్రకారులు అనేక రత్నాలు పుట్టాయి ప్రబంధ కవులకు భాషవాళికి కల్పవాళికి మెండు. దక్షిణాంధ్ర కవులలో 'చేమకూరి' విజయ విలాసం అద్భుతమైన ఆణిముత్యం."

"మొల్ల, ముద్దుపళని, రంగాజమ్మ తెలుగుతల్లికి ముద్దుబిడ్డలు. తిరువాతి కవుల వీరరాజు, సముఖం వెంకటకృష్ణప్ప నాయుడు చిన్నయసూరి, వీరేశలింగం, మొదలైనవారు గడ్డి బాబ్బాయి పోకడలు. తిరుపతి వెంకటకవులు కవిత్వాన్ని ప్రజాపాయోగం చేశారు. ఆధునిక కాలంలో రాయప్రోలు సుబ్బారావుగారు, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు క్రొత్తతోవ వల్లకోక్కి మాపారు. వీరి భావకవితా ఆంగ్ల సాహిత్యం వైపు తొంగిచూచి పట్టు కవపడుతుంది అభ్యుదయ కవిత్వ రచనలో శ్రీ శ్రీ ప్రముఖులు. ఈ నాడు సాహిత్యం అనేక మార్గాల పడుతున్నది, దీనికి కొంత సంయమం అవసరం."

తరువాత పబ్లిక్ వర్క్సు మినిస్టర్ అళాంపెంటు శ్రీ సుబ్రహ్మణ్యం పసూరెడ్డి పసూరి లలితాదేవిగారు సంగీత కచ్చేరి చేశారు శ్రీ అంబటిపూడి శ్రీరామమూర్తిగారు వీణలు, శ్రీ మూరే మండి వరదాచారిగారు మృదంగం వాయించారు. కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రిగారు వందన సమర్పణ చేశారు.

రెండవరోజు కార్యక్రమంలో "ఆంధ్రులు-సంగీత, నాట్య, నాటకములు" అనే విషయంపై శ్రీ విస్సా అప్పారావు ప్రసంగించారు శ్రీ అమంచర్ల గోపాలరావు ఆంధ్రులు-శిల్పరూ-చిత్రలేఖనము అనే అంశం పై ప్రసంగించారు.

విజయవాడలో ధన్వంతరి జయంతి

విజయవాడ, నవంబరు 8. శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యాన శ్రీ ధన్వంతరి జయంత్యుత్సవం జరిగింది

మొదటిరోజు కార్యక్రమం శ్రీ గంజి పాండురంగశాస్త్రిచే ప్రార్థనగీతి తో ప్రారంభమైంది. సభకు శ్రీ రాణీ వెంకటాచలపతి ప్రసాదవైద్యులు అధ్యక్షతవహించారు. శ్రీ యుతులు విషభట్ల రామకృష్ణశాస్త్రి, ఎ. సత్యనారాయణశాస్త్రి, కె నెల్లి వెంకటేశ్వరు, అయ్యంక వెంకటరమణయ్య ప్రసంగించారు శ్రీ పబూరి సత్యగోపాల్ వాద్య సంగీతకళాధరి చేశారు విద్యార్థిసమితి కార్యదర్శి శ్రీ మానిదేవి మల్లికార్జునరావు వందన సమర్పణం చేశారు. రెండవనాటి సభకు శ్రీ లక్కరాజు లక్కరాజుపంతులు అధ్యక్షత వహించారు శ్రీ చెరుకుపల్లి రామకర్మ ప్రార్థనగీతం గానం చేశారు. శ్రీయుతులు జంధ్యాల దక్షిణామూర్తి, కోట వెంకటదంపంగులు ఉపన్యసించారు శ్రీ అంబటిపూడి శ్రీరామకృష్ణమూర్తి "పాండవ దూర్యాసం" హరికథాగానం చేశారు. మూడవనాటి ఉదయం విద్యార్థులధి జరిగింది. శ్రీ కోట విశ్వనాథశాస్త్రి అధ్యక్షతవహించారు. శ్రీ ఎం వి చలపతిరావు, వి. నాగభూషణం ప్రభృతులు మాట్లాడారు శ్రీ వాడపల్లి రామాచార్యులు పాటకచేరీ చేశారు సాయంత్రం శ్రీ జలూపల్లి భుజపురుషోత్తం అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు వై. సూర్యనారాయణరావు పంతులు, ముక్కొల్లు వెంకటశాస్త్రి, కవికొండల పురుషోత్తమయోగి ప్రసంగించారు. శ్రీ పెద్దపోలు నారాయణస్వామి "ఉత్తర గోగ్రహణం" హరికథ చెప్పారు శ్రీ రొంపిచర్లభట్టర్ వెంకటాచారి వయోలిన్, శ్రీ మదునూరి రాధాకృష్ణమూర్తి మృదంగం వాయించారు.

శ్రీ విష్టుభట్ల రామకృష్ణశాస్త్రి వందనసమర్పణం చేశారు

జాతి అభ్యున్నతికి సాహితీపూజ జీవగర్ర

అత్రేయపురంలో నన్నయ జయంతి

అత్రేయపురం, నవంబరు 5. మహత్మాగాంధీ ఉన్నత పాఠశాల సాంస్కృతిక సమితి యాధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం, నన్నయ జయంతి ఆంధ్ర విజయోత్సవాలు యీ నెల మొదటి తేదీన జరిగినవి ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి పి రాఘవాచార్య అధ్యక్షతవహించారు.

శ్రీ భి. సూర్యనారాయణశాస్త్రి తిరిగలు పదపఠనం చేశాక చింతలపల్లి రాధాకామేశ్వరులు, సీతా, రుక్మిణి ఆంధ్రభాషను తల్లికి జేజేలు చెప్పారు

ఆంధ్ర విజయోత్సవ మహోపధికు శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి సభాపతియై నన్నయ పీఠం అలంకరించారు

చందన, తాంబూల, పట్టుశాలువలతో కవులను విద్యాధరులు సత్కరించారు

ఆంధ్రాపాణినకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి పంపిన ఆశీర్వచన పద్యరత్నములను శ్రీ తిణుకు రామారావు చదివారు.

శ్రీ ముదునూరి రామభద్రరాజు ఒక్కొక్క కవివిసురించి ఒక్కొక్క పద్యం చదివి సభికులకు పరిచయం చేశారు. శ్రీమతి వి. హేమలత తిక్కన కవితాశక్తి ఇట్లా వివరించారు:

"తిక్కన కవితలో జాతీయములు, తెలుగు నుడికారపు సొంపులు పెక్కులు గలవు నిర్వగనో తిరి రామాయణంలో నిండు చూలాలను సీతాదేవిని అరణ్యమునకు పంపివేయుడు ఆమె జాపిన సౌజన్య పాతివ్రత్యాదులు నిరుపమానములు ఇతని స్త్రీపాత్ర చిత్రణము ఔచితికి గీటురాయి భారతములో కీచకుని విలాప పుగ్రమునిగ చిత్రించిన బృహన్నలూరూపధరుడగు అర్జునునిలో నుతిరుని రెండుట జూపిన సమయజ్ఞత, సంభాషణా చాతుర్యమును ప్రశంసాపాత్రములు. ద్రౌపది పాత్ర వీరనారీ లక్షణ సంపన్నము "పరమున బుట్టితిన్" అను పద్యారచన రసస్ఫోరకము "అభినవ జలధరశ్యామంబుతో" అను పద్యము ఆతని వర్ణనా పటిమకు మచ్చుతునక"

శ్రీ కె. రంగారావు తిక్కన కవితను ఇట్లా వివరించారు "ఆంధ్ర విజయమునకు జరిగిన యీ సుదీర్ఘ సమరములో తిక్కన ఒక పూటలేని మహారథుడు. మహాకవి. కవిబ్రహ్మ నన్నకాలిక జీవితమును త్రికాలవేత్తయై చిత్రించినాడు అతిడొక మహర్షి "నారాయణీ కరుణాకావ్యమ్" అనునది ఈతనికి అత్యంతాల వర్ణించును. మహామంత్రియై, మహాకవియై రాజ్యమును పోగొటుకొని సమసమాజ సిద్ధిరాజుకు కాళీయ పాత్రూజ్యంతో సంబంధము పెట్టుకొని చక్రవర్తి గణపతి దేవునకు తన భారతము వినిపించి, అతనిని ముగ్ధునిగావించి, అతని సహాయముతో తిరిగి రాజ్యము నిప్పించిన మహారాజకీయ ధురంధరుడు. యుద్ధతంత్రి వీరాదుడు తిక్కన మార్గదర్శి తిక్కన కాలము అనేక వైరుధ్యాలతో కూడుకొనియున్నది. అదొక సంధియుగం కైవవైపథములకు, శివ మార్గ కవితలకు, సంస్కృత భావకు జాను తెనుగుకు వైరుధ్యం ఎక్కువగా ఉండేది. నిర్వదనో తిర రామాయణ రచనా కాలము జాతికి "మహేశ్వరాంశ్రీ కమలధ్యానైకశీలుడైనను, భారతి రచనపాటికి "శివాయ విష్ణురూపాయ.. ..." అని భావించి హరిహరాద్వయ కంకితముగా వించెను. ఈ విధముగ మత సామరస్యమునకు కృషిచేసెను అతిడొక గొప్ప సారస్వత విమర్శకుడు. పలుకుల పొందు; క్రొత్త పాటలు చెలామణిలోనికి తెచ్చుట; ఉభయ కావ్యప్రౌఢి; శిల్పపారగత్వము; పశకలకళా వైశిష్ట్యము; అలతి అలతి తుదియులుగా నుండు పదములను చక్కగా వినికించుట; శిష్టాచిత, అర్థాచితవి పాటించుట; వ్యర్థపదములను హాస్యమైనంతవరకు రానీయకుండుట; పాత్రలనుబట్టి ప్రవృత్తులను సరిగా అర్థము చేసికొని వానిని స్వాభావికముగ చిత్రించుట; వర్ణనలు సముచితములై కథాసందర్భమునకు పయోక్తములై యుండుట—మున్నగునవి యీతని కవితలోని ముఖ్య లక్షణములు. ఇవి రచనలో రసౌచిత్యము స్పష్టము. షేక్స్పియరు మాదిరిగ తిక్కన పాత్రల ముఖముల తానే మాట్లాడును తిక్కనవంటి స్వతంత్ర సృజనాత్మక అనువాదకులు మనకు కావాలి"

యుగకవి

శ్రీ జి. వి. సుబ్బయ్య శ్రీనాథుని కవితాశక్తిని ఇట్లా వివరించారు "శ్రీనాథుడొక యుగకవి "చిన్నారి పొన్నారి" అను జానపదులో జాతిని కొన్నరదనావైదగ్ధ్యాగుణులు ప్రకటితములయినవి "హరిదాసాంకమూర్తి" అను పద్యమునందు సతీస్త్రీనామాన్ని ప్రతిపాదించాడు అదే సందర్భంలో "శశినా సహయాతి కౌముదీ" అన్న కాళిదాస శ్లోకంలోని విశేషార్థము విపులీకరించాడు. శృంగారంలో భక్తి; భక్తిలో శృంగారం తోడించి శ్రీనాథుడు కథారచనలు గావించినాడు "కాశీఖండ విశ్వేశు... దివిజ కవివరు నుండియల్ .. " అను పద్యమునుబట్టి శ్రీనాథుని పాండిత్య పాటవాలను, కృతిజ్ఞతయు సువ్యక్తములు శ్రీనాథుడే లేకపోతే పెద్దన కాలంలో "భువనవిజయమే" లేకపోయేదేమో!"

శ్రీ రాజంరాజు పోతనను గురించి ఇట్లా చెప్పారు:

"పోతన శ్రీరామచంద్ర కథ ఆకటాక్షు వీక్షణ సంపన్నుడు ఇతని గురువు చిదానందయోగి. పహజ పాండిత్యుడు తాను రచించిన భాగవతమును శ్రీరామచంద్రునికే అంకితమిచ్చి భువలంపము. వీడి తిరించిన మహాభక్తుడు ఇతని భాగవతమును చదివితే భక్తులకు మోక్షం ముంగొంగుబంగారమగుటయే గాక ఏమార్గము భూపాజ్ఞామన్న వానికెవను కవిత్వ మలబడి తీరను"

పనస్తత్వ వెరిగిన ప్రబంధం

శ్రీ ట వారాయణయ్య ఆంధ్ర కవితాపితామహుడు శ్రీ పెద్దన కవితా ప్రాభవాన్ని ఇట్లా వివరించారు

"మనుచరిత్ర పంచకావ్యములలో మొదటిది. మనస్తత్వశాస్త్రానుసారము రచించిన మహా ప్రబంధం దీనిని పెద్దనార్యుడు వృద్ధాప్యంలో రచించినని చెప్పగూరు పరూనీ ప్రవరాఖ్యుల సంభాషణ ఘటములోని పద్యములను చదివి వినిపించారు.

శ్రీ కె. ముఖలింగశర్మ పింగళి సూరన గురించి ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు. "సూరనార్యుని కళాపూర్ణోదయము అపూర్వకావ్యరచనా శైలులు ఎలది కథ అత్యగ్రభాగము పోనుశర్మ అన్నదానము గూర్చిన కథానిశేషాలు చక్కగా వివరించారు"

అమూల్య గ్రంథం

శ్రీ పి విశ్వనాథంగారు రామరాజ భూషణుని గురించి ఇట్లా చెప్పారు "ఇతని వసుచరిత్ర ఒక అమూల్య గ్రంథం ఇందలి పద్యములను వీణపై వాయిస్తారు కథాసంవిధానమునకు ఇతడు కాళిదాసాదుల అనుకరించెను కాళిదాసునివలె గిరికాజన్మవృత్తాంతమును వంజాపాణిచే నిర్మపచేయుటకు చెప్పించెను "దర్భాంకురేణ చరణః" అనెడు కాళిదాసశ్లోకమును "అరుణకు మాము ద్రిప్పగతి" అను పద్యముచే సాగసులు దీర్చెను ఇతడు "సంగీత కళా రహస్యవిధి" "పదమెత్తింగల హంస లీల" అన్న పద్యములోని ధ్వని శేషాదుల సుగ్గడించారు.

శ్రీ కప్పగంతుల సత్యనారాయణ తెనాలి రామలింగకవి జీవితి విశేషములను, హాస్యరస చాటువులను వివరించారు. భట్టమూరిని రామలింగకవి జీవితమునందించిన పట్టులను వివరించారు. ఇతడు ఆవాడు వికటకవియని పేరు పొందిన మహాకవి ఇతని "పాండురంగ మాహాత్మ్యము"లోని నిగమశర్మోపాఖ్యానము నిరుపమానమైనది అన్నారు.

శ్రీ తిణుకు రామారావు ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిని గురించి ఇట్లా చెప్పారు

"అష్టావధాని ఆశు యాశు సంపత్సర ఆశ్వయుజ బహుళపక్షమి కవివారమున జన్మించారు ఈపడుమనే వారు 91 వ జన్మదినోత్సవమును చేసికున్నారు వీరు బాల్యమున శ్రీ ఇనటూరి నాగలింగశాస్త్రి వద్దనూ, శ్రీ వాజపేయాజుల పాపయ సోమయాజుల వద్దా కావ్యాలు, కామధి, వేదము, పౌరాణము, శాస్త్రములు నభ్యసించారు వీరి తండ్రి అగ్నిష్టోమము నకు అధ్వర్యుడు చేసిరి 12 వ ఏటనుండి సంస్కృతి కవిత్వాభ్యాసము చేశారు 16 వ ఏటనుండి తెలుగు కవిత్వాభ్యాసముచేస్తూ మొదట నీ క్రింది పద్యము వ్రాసినట ఆర్గోటి గ్రామమందున, కట్టా సంభావ నిచ్చి కుదురుగ నీకున్, బ్రతిలపెరుగుతో నన్నము, జుంబ్లంగా పెట్టగలరు చక్కం బోరా" దీనినిబట్టి వారికప్పటికి విభిక్తులేరావని తెలుస్తున్నది 22 వ సంవత్సరము మొదలుకొని ఇప్పటికి సుమారు భారత భాగవత రామాయణాదులతో 170 గ్రంథాలు వ్రాశారు. అందులో నాటకములు, ప్రబంధములు, కావ్యములు ప్రహసనములు, నిఘంటువులు, ఆఖ్యాయికలు, వివర్తనములు మొదలైనవి కలవు. ఆకాలంలో అవధాన కళ వధానములు అభ్యసించి చేశాటనము చేసి సభలు కావించి కొందరు రాజుల అనుగ్రహం సంపాదించారు. లంకల వ్యవసాయంచేసి చాలదుపడికప్పడిరి సుమారు 80 మంది ఉద్యోగులకు కృతులిచ్చారు వీరికి "కవిరాజ, కవి సార్వభౌమ, వేదవ్యాస, అభినవ శ్రీనాథ, విశ్వకవి, కవిబ్రహ్మ, మహామహోపాధ్యాయ, కళా ప్రపూర్ణ లోనగు బిరుదములు గలవు. వీరికి స్వర్ణాభిషేకమయినది. గండపెండేరము, మణికిరీటమును గలవు. పెక్కు పురములలో ధ్వజోత్సవములు జరిగినవి "

వీరి "ఆంధ్ర మహాభిషువు" అను కథారచనను సభ్యులకు వినిపిస్తూ "అన్న నీ చెవ్వలో యని నేను విను గొల్వ" అను పద్యములోని ప్రాచుర్యమును, "తొడి పూని" "తోమాలె" మున్నగు పదముల విశేషార్థములను వివరించారు

అవధానాలతో ఉద్భూత లాగించిన మహాకవి

శ్రీ బి శ్రీరాములు శతావధాని శ్రీ చెళ్లపిల్లి వెంకటశాస్త్రిగారిని గురించి ఇట్లా చెప్పారు "వెంకటశాస్త్రిగారు తిమ అవధాన ప్రక్రియలచే దేశమంతిని ఉద్భూతిలాగించిన మహాకవులు. వారి ప్రసంగములు హాస్యరసధోరణి గలవి. అసంఖ్యాకులయిన శిష్య ప్రశిష్యుల పొందినమహానుభావులు. వీరి అవధానములకు జనము తిరుపాళ్ళకువలే తిండోపతిండములగ వచ్చుచుండెడివారు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ పింగళి లక్ష్మీకాంతము మొదలయినవారు వారి శిష్యకోటిలో ముఖ్యులు "దోప తుంటెలేతేంగియు" మున్నగు వారి పద్యములు జగత్ప్రసిద్ధములు పాండవోద్యోగ విజయములు, శకతాండవము లోనగునవి విశ్వఖ్యాతములు "

శ్రీ తాత విశ్వనాథ కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, గారి పర్వతో ముఖ కవిత్వ పాండిత్యాగులను వివరిస్తూ వారి "కిన్నెర పాని పాటల"ను గానం చేశారు

శ్రీ డి రామలింగేశ్వరశర్మ తెలంగాణా సుప్రసిద్ధ కవి శ్రీ దాశరథి కృష్ణమాచార్యుల జీవిత చరిత్రలోనుండి వివరించి, వారి కావ్యముల దీక్షను వెల్లడించు పద్యములను, ఇతర రచనలనూ ప్రస్తావించారు

శ్రీ వి రాఘవరావు శ్రీ శ్రీ కవితా ధోరణిల

ఆకాశవాణి

శుక్రవారం నవంబరు 9

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతము 6 55 ప్రపాత విశేషాలు 7 తెలుగు వా 7-15 గాన సుధ 7-30 మద్రాసు ఎ వరె 8 అంగ ముగ వా.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 గీతమంజరి (రి) 1 30 వాద్యసంగీతం 1 40 హిందీ వా 1-50 తెలుగు వా 2 విశ్వవిద్యాలయ విద్యార్థులకు 2-10 ప్రా॥ పాఠశాల విద్యార్థులకు 2 40 విశ్వవిద్యాలయ విద్యార్థులకు 2 50 ప్రా॥ పాఠశాల విద్యార్థులకు

సా॥ 5-30 ఎస్ ఎస్ కౌంతివతి 5-45 సంగీత శకలము 6 పౌనిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 మద్రాసు ఎ వరె 8 డిల్లీ వరె 8-45 విశాఖ సంగీతం (రి) 9 ఆంగ్లమున వా. 9-15 జరత్కారు మనస్వి (నాటిక) రచన వి శివరావు 9-30 గీతమంజరి (రి) 10 ప్రపాత సూచి

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-50 స్వాగతము 6-55 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7 వాద్యసమ్మేళనము వాతావరణ సూచన (రి) 7-15 తమిళమున వార్తలు 7-30 పి జయరామన్ వాద్యస్వరం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (రి) 1 మూడో విగప్పి (రి) 1 30 గీతమంజరి 1 40 హిందీలో వా 1-50 గీతమాలిక 2 తమిళమున వా 2-10 ఉ॥ పాఠశాల విద్యార్థులకు (రి) 2 40 కయోలిన్ విశ్వవిద్యాలయము 2-50 ప్రా॥ పాఠశాల విద్యార్థులకు (రి)

సా॥ 5 పాశ్చాత్య సంగీతము (రి) 5-30 కి. వి. కిట్టప్ప 5-5 ప్రాంతీయ వా. (రి) 6-15 ఎస్. ముత్తుకృష్ణన్ రచన 6-45 కల్పకం సుబ్రహ్మణ్యం 7-15 తమిళమున వా. 7-30 మదురై ఎస్. కోదుమందరం (తిరుచ్చినుండి రిలే) 9 ఆంగ్లమున తమిళమున 9-15 జాతు పాడిలో (తిరుచ్చినుండి రిలే) 9 30 సుగమ సంగీత 9-50 వాద్యసంగీతం (రి) 10-30 ప్రపాత సూచి

మద్రాస్ (బి)

ఉ॥ 6-50 మద్రాస్ ఎ వరె 7 తెలుగున వా. 7-15 సుగమ సంగీత్ 7-30 మద్రాస్ ఎ వరె 8 ఆంగ్లమున వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12 30 మా॥ పాఠశాల విద్యార్థులకు 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా 1-40 గానమంజరి (రి) 1 50 తెలుగున వా. 2 గీతమంజరి (రి) 2-10 ఉ॥ పాఠశాల విద్యార్థులకు 2-40 విజయవాడ వరె 2 50 ప్రా॥ పాఠశాల.

సా॥ 5 మద్రాసు ఎ వరె 5-50 పౌనిక ప్రకటనలు 6 అంగమున వా. 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాస్ ఎ వరె 8-30 ఢిల్లీ వరె 8-45 మద్రాసు ఎ వరె 9 ఆంగ్లమున వా. 9-15 కాతి పుస్తకాలు: విమర్శ (ఆం) 9-30 మద్రాసు ఎ వరె 10-30 ప్రపాత సూచి

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగు వా. 7-15 కార్యక్రమ వివరణ 7-45 కన్నడము వా. 8 ఆంగ్లమున వా. 8-15 హిందీ వా. 8-30 భజన్ 8-45 కాకృష్ణ సుకా-భజన్. గీత్.

మ॥ 12-30 గీత్, భజన్ 12-50 మరాఠీ వా. 1 సుహాసిని సమాజం-విర్వ సూచ: రమాదేవి 1 45 వాద్యస్వరం (రి) 1 50 తెలుగు వా

సా॥ 5-30 గీత్, భజన్-రామకృష్ణ కుకా 5-40 పౌనిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 మరాఠీలో కార్యక్రమం 6-30 గ్రామసీమ-శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7 30 తిరుచి వరె 8-30 ఢిల్లీ వరె 8-45 (రి) 9 ఆంగ్లము వా. 9-15 ఉర్దూ వా. 9-45 భజన్ 10-30 ప్రపాత సూచి

సభలు-సమావేశాలు

కావలి తాలూకా కళాపరిషత్‌లో యువజనోత్సవాలూ, ఆటలు, పాటలు పోటీలూ, వ్యాయామ వైజ్ఞానిక ప్రదర్శనలూ ఈనెల 24 నుంచి 27 వరకూ జరుగుతాయి.

ఖమ్మం ఖిల్లా

శిథిలం కావడానికి సిద్ధం

ఖమ్మం మెట్టు, నవంబరు 5 — "సమారు ఎనిమిది శతాబ్దాలక్రితం నిర్మించిన చారిత్రక ఖమ్మం దుర్గం (ఖిల్లా) అక్కడక్కడా శిథిలం కావడానికి సిద్ధంగా వుంది. ఉత్తర, పశ్చిమ దిక్కుల్లో బయటి ప్రాకారం చాలా చోట్ల బీటలువారి విరిగి పడిపోయేటట్లున్నది.

ప్రాకారంలో ఎక్కువ భాగం బలమైన ఇటుక రాతితో నే నిర్మించారు ఇదివరకెన్నడో దీనికి మరమ్మతులు జరిగినట్లు ఖిల్లా అంతర్భాగంలో ఇప్పటికీ సుమారు నూటయాభై కుటుంబాలు నివసిస్తున్నాయి నిజాం పరిపాలనం వరకూ ఈ లోపలిభాగం ఒక ప్రత్యేక యాజమాన్యంక్రింద జాగీరు మాదిరిగా వుండేది. కాని, అనంతరం ఈ ప్రాంతంకూడా ఖమ్మం పురపాలక క్రిందికి తన్పబడింది దుర్గం అంతర్భాగంలో పర్వతప్రదేశభాగం మీద రాజప్రాసాదం నిమిత్తం బలిష్టమైన గోడలతో నిర్మాణం జరిగింది. ఇప్పుడక్కడ గోడలు మాత్రమే చారిత్రక చిహ్నాలుగా ఉన్నాయి కాని కట్టడాల నామరూపా లేకుండా శిథిలమై పోయినవి. ఈ భాగంలో చాలా ఫిరంగులు నేటికీ చెక్కు చెదరకుండావున్నాయి. ఖిల్లాలోపల పట్టణంలో, ప్రజల కోసం అవాడు నిర్మించిన బావి నేటికీ చెక్కు చెదరకుండా ఉపయోగంలో నే వుంది ఆ ప్రదేశంలో శీఘ్రప్రకారంలో చిత్రంగా ఏర్పడ్డ ఒక కోనేరు ప్రస్తుతం ఉపయోగంలో లేకున్నా జల సమృద్ధంగా నే వుంది. దుర్గనిర్మాణం జరిగిన విశాల పర్వతానికి అక్కడక్కడా వున్న పొరంగాలో చిరుతిపులులు సంసారం చేస్తుంటాయి. ఇది అప్పుడప్పుడు బయటికి వస్తూ నే వుంటాయి

శిథిలావస్థలో, ప్రమాద కారణాలుగా వుంటూన్న, వ్యాపారాలూ తిదిరిగి దుర్గాన శేషమను క్రమక్రమంగా పేలుడే సామ్మ రాబట్టాలని పురపాలక సంఘాధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. దుర్గం శిథిలంకాకుండా ఆపు చేయడం ఈ పరమూ, నిష్ప్రయోజనమూ కూడాను. కాని, శిథిలావశేషాలూ ఫిరంగులూ తిదిరిగ ప్రాచీన స్మృతి చిహ్నాల ధ్వంసతలో, ప్రభుత్వ పురాతన వస్తువుల శ్రద్ధ తీసుకోవాలని ప్రజల అభిమతం. (స్వ వి.)

హొసపేట పురపాలక సంఘ సభ్యులు

హోసపేట, నవంబరు 2 - పురపాలక సంఘానికి దిగువ సభ్యులు ఎన్నిక అయ్యారు.

శ్రీయుతులు ఎం. అబుల్ రహమాన్ సాహెబ్, బి సుబ్రహ్మణ్యం, టి రంగారావు, కె. సీతారామారావు, కె. మలయప్ప, కె లక్ష్మణ్‌శెట్టి, బి. మొహిద్దీన్ సాహెబ్, ఎస్. వి. శోభ శెట్టి, బి పోషప్ప, డి భీరప్ప, కె సమ్మద్ సాహెబ్, ఎల్. భీమప్ప, టి భీరప్ప, ఎం శ్రీరాములు, కె. శ్రీనివాసశెట్టి, సి. రామప్ప, కె. బన్నిబసప్ప, పి పాంపణ, కె మహమ్మదీ ఖాశీంసాహెబ్, ఎస్ భీరప్ప.

చిత్తూరుజిల్లా భారత్ సేవక్ సమాజ్

చిత్తూరు, నవంబరు 5 జిల్లా భారత్ సేవక్ సమాజ్ కార్యవర్గ సభ్యులూ కార్యకర్తల సమావేశం శ్రీ పి. రాజగోపాల్ నాయుడు అధ్యక్షతన జరిగింది జిల్లాలో భారత్ సేవక్ సమాజ్ కృషిని శ్రీ రాజగోపాల్ నాయుడు వివరించారు జాతీయాభివృద్ధి పథకం ప్రకారం కొత్త పనులను ఈ జిల్లాలో ప్రభుత్వం ఇక ప్రారంభించ కనుక భారత్ సేవక్ సమాజ్ ఆయా పనులను జరిపించడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని శ్రీ రాజగోపాల్ నాయుడు విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు పి. పాపన్నగుప్త, జి మునిరత్నంనాయుడు, టి పి రాజన్, టి. సుబ్రహ్మణ్యం, జి రామమూర్తి, పి చిన్నస్వామి నాయుడుగారలు ప్రసంగించారు.

ప్రజల సితీకరుల అభ్యున్నతికి అభివృద్ధికృషి చేయవలసిందిగా కార్యకర్తలకు లోక్‌సభ సభ్యుడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తిచేశారు.



పారిస్‌లో అంతర్జాతీయ రైతు సంఘ సమావేశంలో పాల్గొనడానికి శ్రీ యస్. జి. రంగా ఇటీవల వెళ్ళారు. పక్కన జంగ్ (ఢిల్లీ) విమానాశ్రయంలో మిత్రులు పిడికిళ్లు.

ఇటీవల చదర్ఘాట్ కళాశాల (హైదరాబాదు) విద్యార్థి సంఘానికి శ్రీ తెలవాడ గోపాలరెడ్డి ప్రారంభోపన్యాస మిచ్చారు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విద్యా పరిశోధన కేంద్రం

నిర్వహణాధికారం మార్పు

తిరుపతి, నవంబరు 6. గుంటూరు సభలో అంగీకరించిన నిబంధనల ప్రకారం శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విద్యా పరిశోధనకేంద్రాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధికారులు తమ నిర్వహణలో కి తీసుకున్నారు సంస్కృత కళాశాలకు అనుబంధంగా ఈ పరిశోధనాకేంద్రాన్ని 1939 లో తిరుపతి దేవస్థానం పాలకవర్గం ప్రారంభించింది

ఇంతవరకూ సంస్కృత పాఠశాలలో నే సంస్కృతశాస్త్రాలు, వేదాలూ ప్రబంధాలూ, ఆగమాలబోధన విభాగాలంటేవి ఇటీవల వీటిని దేవసాపాధికారులు విడదీశారు వేద, ప్రబంధ, ఆగమపాఠశాలను తిరుమలలో వేరు కొల్పారు. ప్రాచ్య విద్యా వెంకండితీ పాఠశాలను ఎస్ వి ఉన్నతపాఠశాలలో కలిపివేశారు. ప్రాచ్య విద్యా కళాశాలను శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ ప్రధానాధ్యాపకుని నిర్వహణకు ఒప్పగించారు.

ప్రాచ్య విద్యా పరిశోధన కేంద్రంలోని విద్యార్థుల అవసరాలను ఇంకా పని జరగడానికి కావలసిన సౌకర్యాలను అధ్యాపకులనడిగి తెలుసుకుని ఆ తరువాత జరగవలసినదని నిర్ణయిస్తానని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అన్నారు. వారం వారం కొన్ని రోజులు పరిశోధనా కేంద్రంలో గడుపుతానని కూడా చెప్పారు.

రెడ్‌క్రాస్ కార్యకర్తల శిక్షణ శిబిరం

తిరుపతి, నవంబరు 6. జూనియర్ రెడ్‌క్రాస్ కార్యకర్తల శిక్షణ శిబిరానికి లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఆర్. మోహనరామిరెడ్డి అధ్యక్షత వహించారు సభికులకు శ్రీ బి. జి. వెంకటరెడ్డి స్వాగతం చెప్పారు

చిత్తూరుజిల్లాలో ఇటువంటి మొత్తం 10 శిబిరాలను నిర్వహించాలనుకున్నారు. ఇది జాలగవది ఒక్కొక్క శిబిరంలో 40 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మోహన రామిరెడ్డి చెప్పారు

విద్యార్థులకు మంచి అలవాట్లను నేర్పవలసిందిగా ఉపాధ్యాయులకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు శ్రీ డి పదాశివయ్య వందన సమర్పణ చేశారు

బొడ్డేపల్లిపేట గ్రామీణుల శ్రమదానం

షేర్ మహమ్మద్ పురం: నవంబరు 2 స్థానిక జాతీయ వికాసకేంద్ర అధ్యక్షుడు ఇటీవల బొడ్డేపల్లిపేట గ్రామీణులు శ్రమదానం చేసి అక్కడనుండి బొడ్డేపల్లివరకూ సుమారు రెండుఫర్లాంగుల మేరరోడ్డు నిర్మించుకున్నారు

కార్యక్రమంలో శ్రీయుతులు బొడ్డేపల్లి వరసింహప్పడు, చిరుపల్లి శ్రీరామమూర్తి, దుప్పల దాలయ్య, బొడ్డేపల్లి కృష్ణమూర్తి, నాయుడు ప్రభృతులు పాల్గొన్నారు.

హెయిలీసెలాసీకి ఢిల్లీలో స్వాగతం

ఢిల్లీ, నవంబరు 6: ఎథియోపియా రాజు శ్రీ హెయిలీసెలాసీ నేడు అగ్రగామంటి వచ్చారు. పలం విమానాశ్రయం వద్ద వారికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ స్వాగతమిచ్చారు

శ్రీ హెయిలీసెలాసీ గౌరవార్థం 21 ఫిరంగులు పేల్చారు.

వారికు ఆయనకు పూలదండలు వేశారు. రాష్ట్రపతి ఆయనకు స్వాగతం చెప్పి, భారతి మంత్రులకు పరిచయం చేసిన తర్వాత, రాష్ట్రపతి ప్రధాని ఆయనతో కారులో మూర్తివి రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు వేలాది జనం ఆయనపై పుష్పవృష్టి కురిపించారు.

శ్రీ సెలాసీ, పాయంత్రం, రాజఘాట్‌పై పూలగుచ్చాలను ఉంచారు ఆయన ఢిల్లీలో వారం రోజులు ఉంటారు.

"ఆంధ్రనలంద"

గుడివాడ, నవంబరు 5. ప్రాచీన, అర్వాచీన భాషా సాహిత్య విశేషాలు విమర్శల కృషి చేపేందుకు "ఆంధ్ర నలంద" అనే సంస్థనువిర్పాటు చెయ్యాలని శ్రీ శివలెంక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సంస్కృతాంధ్ర హిందీ భాషా సాహితీపరుల సమావేశంలో నిర్ణయించారు. సంస్థ అధ్యక్షులుగా డాక్టరు అడుసుమిల్లి నారాయణరావు ఎన్నికైనారు. సంస్థ తిరుపతి సాహిత్య సభలను జరిపి, కవిసమ్మేళనాలూ, సుప్రసిద్ధ కవుల జయంతులూ, వర్ధంతులూ నిర్వహించాలని తీర్మానించారు. సాహిత్య కృతికను ప్రచురించి, ప్రాచ్యకళాశాలను ఏర్పాటు చెయ్యాలని కూడా సంస్థకార్యక్రమంలో ఉన్నది.

కవిరాజ నర్సింగ్ హోమ్

డాక్టరు ఎల్లా ప్రగడ సుబ్బారావు గారి చిత్రపటాన్ని కవిరాజ నర్సింగ్ హోమ్‌లో డాక్టరు కోదండరామయ్య ఆవిష్కరించారు। డాక్టరు సుబ్బారావు గారి వైద్య శాస్త్ర ప్రతిభను డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు వివరించారు.

యానాం స్వాతంత్ర్యోత్సవాలు

యానాం, నవంబరు 8: దేశంలోని ప్రెంచి భూభాగాలన్నీ 1954 సంవత్సరం నవంబరు 1 వ తేదీన భారత సమాఖ్యలో విలీనం చెందినందుకుగా నిన్న 1 వ తేదీన పట్టణంలో స్వాతంత్ర్య వార్షికోత్సవాలు జరిగాయి

నగరపరిపాలన అధికారి శ్రీ అమీర్ మహమ్మద్ ఉదయం పోలీసుమైదానంలో జాతీయపతాకను ఎగురవేశారు. అనంతరం ఆయన భవనసమీపంలో పుదుచ్చేరి శాసనసభ్యుడు శ్రీకామిశెట్టి పరశురామ ప్రసాదరావు జాయుడు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు ఎమీర్ మహమ్మద్, ఎస్. సుబ్బరాయన్ (పాఠశాలల డైరెక్టరు) సభాధ్యక్షులూ ప్రసంగించారు. బాలబాలికలు జాతీయ గీతాలు, బుర్రకథలూ గానం చేశారు సుమారు రెండువేలమంది పిలవారికి సంతర్పణ జరిగింది. జవ్వాది సూర్యనారాయణ శ్రీనివాస్ జాయించారు.

'ఆంధ్రప్రదేశ్' అవతరణోత్సవాలు

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం, నవంబరు 2 ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం నిన్న శ్రీ పొడూరి కనకభూషణం అధ్యక్షతన జరిగింది చిరంజీవి కొవ్వాడ య్య ప్రార్థనచేశారు. శ్రీ డి. రామారావు పతాకోత్సవం జరిపారు రంగస్థల నిర్మాణానికి శ్రీ కె విశ్వేశ్వర రావు కంకణస్థాపన చేశారు శ్రీ రాజారావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ పొడూరి సత్యనారాయణమూర్తి ఆంధ్రప్రదేశ్ చరిత్ర వివరించారు శ్రీ పి కన్నారావు ప్రసంగించి పద్యాలు పాడినారు

శ్రీయుతులు జి అప్పల స్వామి, డి రామారావు, జి. రాధాకృష్ణ, పి. హెచ్ కృష్ణమూర్తి, అబ్దుల్ సలాం ప్రసంగించారు

రాష్ట్రాభివృద్ధిని చిత్రించే ప్రదర్శనను నిర్వహించారు.

జంషెడ్‌పురం

ఆంధ్ర సంఘ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిగింది శ్రీ గరిమెళ్ళ జగన్నాథం పతాకోత్సవం చేశారు. పిల్లల ఆటల పోటీలు జరిగాయి శ్రీ కె కె రాజు అధ్యక్షతన సభ జరిగింది శ్రీ పరుచూరి కాళిదాసు, శ్రీ కొన్నేటి శేషరావు ప్రసంగాలు పద్యాలు పాడినారు శ్రీ కోడుగంటి తిరుమలరావు, శ్రీ ఆకెళ్ల జగన్నాథరావు, పరిషద్దు సమస్యలు, రాష్ట్రావతరణ గురించి మాట్లాడారు. రాత్రి నాటకం ప్రదర్శించారు

కార్యక్రమాలకు కాలగణపతి విలాస్ నిర్వాహకులు తోడ్పడ్డారు.

మురికిపూడి

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంలో శ్రీ చిత్రాపూరి నాగభూషణాచార్యులు గ్రంథాలయానికి ప్రారంభం చేశారు. శ్రీ కందిమల్లి బుచ్చయ్య పతాకోత్సవం జరిపారు. శ్రీ యస్. వీరాచారి గ్రంథాలయాల ప్రాముఖ్యత వివరించారు. కే వి పరోక్షవి హరికథ చెప్పింది. రాత్రి శ్రీ పతిగొడుపు శ్రీధరరాజు, తిను మైమరీ భారత హరికథల పెద్ద పంపుటాన్ని శ్రీ కందిమల్లి తిరుపతిరాయుడుకు కృతి సమర్పణ చేశారు. శ్రీ జి. వి. సుబ్బయ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ శాస్త్రి పంకట నరసయ్య ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ పెదపాటి నాగేశ్వరరావు పద్యాలు పాడినారు

కవిని మూతన పద్యాలతో, అర్థ వెయ్యన్నూట పదహారులతో పద్యాలించారు. శ్రీ రావి హరిచౌదరి హరికథ చెప్పారు

నవంబరు 3 వ తేదీ రాత్రి నాటకాలు ప్రదర్శించారు.

పత్తికొండ

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంలో శ్రీ కే శ్రీ బళ్లారి రాఘవ చిత్రపటాన్ని శ్రీ వై. హనుమంతరావు ఆవిష్కరించారు. రాఘవ కళాసమితి ఆధ్వర్యాన ఉత్సవాలు జరిగాయి శ్రీ పి. అయ్యపురెడ్డి పతాకం ఎగురవేశారు. సమితి కార్యాలయానికి శ్రీ హెచ్ శ్రీరాములు ప్రారంభం చేశారు.

పాయంత్రం సభకు శ్రీ డి జారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ నవం శంకరశర్మ, శ్రీ హెచ్. శ్రీరాములు ఉపన్యసించారు

ఆవిష్కరణోత్సవ సభకు శ్రీ పి జ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు శ్రీ కె.వి సుబ్బారావు స్వాగతమిచ్చారు. అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీ రాఘవ ప్రతిభావిశేషాలు తెలిపారు

శ్రీ హనుమంతరావు మాట్లాడుతూ బళ్లారి రాఘవ ఆంధ్ర నాటకరంగానికి చేసినసేవను కీర్తించారు. తమకు ఆయనతోవుండిన పరిచయం ప్రస్తావించారు శ్రీ డి విశ్వేశ్వరయ్య, శ్రీ నవం శంకరశర్మ, శ్రీ సత్యనారాయణరావు మాట్లాడారు.

శ్రీ అయ్యపురెడ్డి వందన మర్పించారు. శ్రీ పి. లక్ష్మణరావు వేణువు వాయించారు.

సికింద్రాబాదు

వివిధ సంస్థల ఆధ్వర్యాన నవంబరు 1 వ తేదీనుండి నిన్నటి వరకూ ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు జరిగాయి.

రెండవరోజు కవిసమ్మేళనం జరిగింది, శ్రీ పుట్టగుంటి సీతారామయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీయుతులు పి. జారాయణరెడ్డి, భాగి జారాయణమూర్తి, వావిలాల సరదాదాశ్యులు, కాళోజి జారాయణరావు, పి ఎస్. ఆర్ ఆంజనేయశాస్త్రి, ఎం. మహబూబ్, కె. ఎస్. రామారావు, వావిలాల జగన్నాథాచార్యులు, చిల్లర భావజారాయణ, ఎస్. దూర్వాస మహర్షి, పి. సుబ్బారావు, లలితశ్రీ, పి చంద్రయ్య, బాగంగాధర్, పి కృష్ణమూర్తిశాస్త్రి ఉత్పల సత్యనారాయణ, పొందురంగ విఠల్, నిత్యానందం, శ్రీమతులు పి వసంతాదేవి, ఊటికూరి లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు రాత్రి కృష్ణరాయ నాట్యమండలి యక్షగానం నిర్వహించారు. శ్రీ వింత వీరారెడ్డి "వింత కూతలు" అలరించారు. వైశ్య కళామండలి "గోపికలవృత్యం", దాసబృందం "జాగృత్యం" ప్రదర్శించారు. విద్యానగర సాంస్కృతిక సంఘం "మానవుడు" అనే నాటిక నిర్వహించారు శ్రీ దాస్ "పేటగాని వృత్యం" పిల్లలు సర్పవృత్యం ప్రదర్శించారు. బలిత కళావిశేషంచారు "యశోధర" గానం చేశారు

మూడవరోజు కార్యక్రమానికి శ్రీ వి. వి. రాజు (ఆంధ్రప్రదేశ్ మంత్రి) అధ్యక్షత వహించారు. శ్రీ మూకమండ రామారావు "ఆంధ్రుల చరిత్రమీదా, శ్రీ మొక్కపాటి శివాజీరావు" తెలంగాణా ఆర్థిక స్థితిగతుల" మీదా, శ్రీ పిరాట్ల శ్రీ రామం "ఆంధ్రప్రదేశ్ ఆర్థికవ్యవస్థ" మీదా ప్రసంగించారు శ్రీ వేణుమాధవ ఏకపాత్రాభినయం చేశారు. ప్రాచ్యకళామండలి "కథక నృత్యం" "రైతునృత్యం" నిర్వహించారు. జాతీయ యువజనసంఘం ఆధ్వర్యాన, మాచిపూడివారి ఆధ్వర్యాన నాటకప్రదర్శనలు జరిగాయి.

కాలుగవరోజు శ్రీ కపిల కాశీపతి అధ్యక్షతను పాహిత్యగోష్ఠి జరిగింది శ్రీ దివాకర వెంకటావధాని "కవిత్వం" పైనా, శ్రీ బుచ్చిబాబు "కథారచన" పైనా, శ్రీ విడదవోలు వెంకటరావు "నవలా రచన" పైనా, శ్రీ తిల్లావజ్రుల శివశంకరస్వామి "గేయరూపకం" పైనా, శ్రీ పి ఎస్. ఆర్. అప్పారావు "నాటకరచన" పైనా ప్రసంగించారు. శ్రీ పుట్టగుంటి సీతారామయ్య "విమర్శ"ను గురించి మాట్లాడారు.

పాయంత్రం బహిరంగసభ జరిగింది శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, బసవరాజు, రాజి జారాయణరెడ్డి ప్రసంగించారు.

మదరాసు దరలు

మదరాసు, నవంబరు 7:

బంగారు వండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరసు 1-8 ఎడ్వర్డు బొమ్మ పేల్పుటాన్సుతో పవర్	రు. 69 8-0
పెటాబంగారం తులం	రు. 106-6-0
మూవ బంగారు	రు. 104-8-0
పీమవండి తులం 100% రెడి	175-0-0
చిల్లర ధర	రు. 1-16-0
వెండి	
(561 పౌ॥ 1-8 ఎడ్వర్డు పోస్టు గిడ్డంగులు మెషిన్ పేల్పుటాన్సుతో పవర్ డిసెంబరు	రు. 156-162
తెలుపుబంగారు ఎడ్వర్డు పేల్పర్ బిలో 8% 500 పౌ.) రెడిచిల్లరధర	828-825
పెంకాయమూకు (87½ పౌనులు) పేల్పుటాన్సు అదనం, అంబుమార్కు	రు. 27-4-9
ఎం ఎస్. బ్రాండ్ దబ్బా	27-12-9
రాజా	రు. 27-0-9
అముదం	
తిరువతూరు (500 పౌ.)	రు. 810-0-0
కర్లంపూడి (227 పౌనులు)	92-0-9
పామర్ కోట (2 అందరు)	92 8-9
పుగలూరు	92-8-9

భారతి

నవంబరు నెలసంచిక

ప్రత్యేకాకర్షణలు!!

కవిత:

ఆహ్వానము— శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
విశాలాంధ్రము— శ్రీ దివాకర్ల వేంకటావధాని

కథలు:

కలంపోటు— శ్రీ క్రొవ్విడి రామం
క్రొత్తిగడ్డ— శ్రీ చం

నాటిక:

విచిత్రజీవులు— (సీరియల్) 'హితశ్రీ'

వ్యాసములు:

ఆంధ్రరాజధానులు— శ్రీ వాసిరెడ్డి పార్థసారథి
మన నౌకానిర్మాణకళ— శ్రీ తటవర్తి సూర్యనారాయణమూర్తి
ఆంధ్ర జానపద గేయ సాహిత్యము — శ్రీ బి. రామరాజు
విజయవాడ రైల్వేడివిజన్— 'చక్రధర్'
విద్యాజగన్నాథులు— శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ

రాయసామ్రాజ్యము:

హిందూసంస్కృతి— శ్రీ నెలటూరి వెంకటరమణయ్య

ఆంధ్ర పురోగమనం:

ద్వితీయ పంచవర్షప్రణాళిక— శ్రీ పి. వి. ప్రసాద్
ఆంధ్రదేశ నవజనంపదలు— శ్రీ టి. ఆర్. లక్ష్మణన్

త్రివర్ణచిత్రం:

మడిసీళ్లు— శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి

[గవర్నర్ త్రివేది స్వర్ణపతకం బహుమతిపొందిన చిత్రం]

ఇంకా విమర్శలు, చిత్రములు, అనేకం.

వెల రు. 1-0-0

మానేజర్, భారతి, 7 తంబుచెట్టివీథి, మద్రాసు-1.

మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు
తాతావారి
సుగంధిత కొబ్బరి తలనూనె
మరియు షాంపూ

ఫోల్డీలక్సు
చాలా తక్కువ ఖరీదు



మడత కుర్చీ
* గట్టిగా నుండును. తేలికగా నుండును
* సులభముగా ఉపయోగించవచ్చును
ఇండ్లు
స్కూళ్లు
ఆఫీసు
కాంటీన్
హోటల్
థియేటర్లకు
అనువైనవి.

బ్యూటర్లు:
అడిసన్ & కంపెని (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 2
(కొంచి వెంకటూరు ఆవి, పటణాలలో పాకీకులు గలవు)

గంటల పంచాంగం

శ్రీదుర్ముఖి సం॥ కార్తిక శు॥ షష్ఠి 1956 నం॥ నవంబరు 8 గురువారం సు॥ షష్ఠి రా॥ 4.54 తూ॥ రా॥ 11.39 వర్జ్యం 20.27 ల 22.15 దు.
కు॥ సప్తమి నవంబరు 9 శుక్రవారం సు॥ సప్తమి తూ॥ తె॥ ఉ॥ 14.28 వర్జ్యం 18 58 ల 20.41 దు.

ఆంధ్రపత్రిక

ఉదయి తుది దినపత్రిక
వరవర సుప్రసిద్ధము తన మనంబున గగు ఆ
పాడుటకు నమస్కరింపుటకు
కరమరుదుగు నవరుగ్రంథిన్
(సుబాలరచనము)

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక శు॥ షష్ఠి
గురువారం

రామకృష్ణరావుగారి సూచనలు

ప్రస్తుత విద్యా విధానాన్ని ఏదో సమయంచూచి విమర్శించని రాజకీయవేత్తలు లేరు. సమాజం ఈనాడు ఎదుర్కొంటున్న ప్రతిసమస్యకూ 'లోపభూయిష్టమైన నేటి విద్యావిధానమే' కారణమనే వాదం నిత్యం వినిపిస్తూనేవుంది. విద్యావిధానాన్ని "సంస్కరించడానికి ప్రభుత్వపరంగా ప్రయత్నాలు జరుగుతూనే వున్నవి. ఎన్ని ప్రయత్నాలు జరిగినా, ఎన్ని విచారణసంఘాల నియేకికలు వెలువడినా ఇంతపరకూ 'నూతన విద్యావిధానం' రూపొందలేదు. వాస్తవానికి విద్యారంగంలో నే దేర్పడిన అయోమయపరిస్థితికి యిదే కారణం. విద్యార్థులకు వారభ్యసించు విద్యపై గౌరవము, అభిమానం, అభిరుచి క్రమంగా తగ్గిపోయినవి. తత్ఫలితంగా విద్యా ప్రమాణం పూర్తిగా పడిపోయింది. ఇందుకు విద్యార్థులను, విద్యాసంస్థలను నిందించి ప్రయోజనంలేదు. డాక్టరు భూర్గుల రామకృష్ణరావుగారు ఉస్మానియా విశ్వకళాపరిషత్తు స్నాతకోత్సవ సభలో ఈ విషయాలన్నింటినీ వివరంగా వర్ణించారు. డాక్టరురామకృష్ణరావుగారు కేవలం రాజకీయవేత్తగాదు. భారతీయ సంస్కృతిని ఆకళింపుచేసుకున్న తత్వవేత్త; ప్రముఖ విద్యావేత్త, కనుక వారు నేటివిద్యావిధానం గురించి విద్యారంగంలో ఏర్పడిన పరిస్థితులను గురించి వెల్లడించిన అభిప్రాయాలను ప్రభుత్వాధికారులు, విద్యాసంస్థల నిర్వాహకులు శ్రద్ధగా, గమనింపవలసివుంది.

"మన విశ్వవిద్యాలయాలలోని లోపాలుఏమైనా, ప్రస్తుత విద్యావిధానంలో ఎన్ని లోపాలున్నా, నిరుద్యోగ పట్టభద్రులను తయారు చేయడమే విశ్వవిద్యాలయవిద్యకుద్దేశం అనడం మాత్రం న్యాయంకాదు" అని డాక్టరు రామకృష్ణరావుగారు వెల్లడించిన అభిప్రాయంతో రాజకీయ వేత్తలు ఏకీభవింపకపోవచ్చునుగాని, విద్యావేత్తలు విద్యావిధానంతోను, విశ్వవిద్యాలయాలతోను ప్రత్యక్ష సంబంధం వున్న వారందరూ ఏకీభవిస్తారు. విశ్వవిద్యాలయాల్లోనూ విద్యావిధానంలోనూ వున్న లోపాలను సవరించడం అవసరమని రామకృష్ణరావు గారు స్పష్టం చేశారు. లోపాలను సవరించడం దేశావసరాలకు, జాతీయాశయాలకు అనుగుణంగా విధానాలను సంస్కరించడం విమర్శలవల్ల, లోపాలను ఎన్నుకోవడం వల్లనే జరగదని డాక్టర్ రామకృష్ణరావుగారు భావిస్తున్నట్లు కన్పిస్తుంది యథార్థంకూడా అంతే

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల విషయంలో డాక్టరు రామకృష్ణరావు గారు చేసిన సూచనలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధతో పరిశీలించి సాధ్యమైనంతవరకు వాటిని అమలు చేయడానికి ప్రయత్నింపకలవని ఆశిస్తున్నాము. మూడు విశ్వవిద్యాలయాలు ఒకే విధంగా, ఒకదాని కొకటి ప్రతిగా తయారైతే రాష్ట్రవిద్యార్థులకు, రాష్ట్రము నకు మూడు విశ్వవిద్యాలయాలున్న ప్రయోజనంవుండదు. శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు ఏర్పడే సందర్భంలోనేగాక, అటుతరువాతి కూడా ఈ విషయాలను ప్రస్తావించియుంటిమి. "ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు విశ్వవిద్యాలయాలున్నవి. ఒకరు చేసినపనినే మరొకరు చేయకుండా మూడుసంస్థల మధ్యా సహకార్యమును పెంపొందించి అభివృద్ధిచేయవచ్చు. మూడింటిలోనూ మామూలు విద్యాబోధన సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర సంస్థలలో జరిగేవికాకుండా, అక్కడ జరిగే పరిశోధనలను సమగ్రం చేయడానికి వీలైన ప్రత్యేక శాస్త్రీయ పరిశోధనలను మూడింటిలోనూ జరిపించవచ్చును." డాక్టరు రామకృష్ణరావుగారు చేసిన సూచనను, విశ్వకళాపరిషత్తుల అధికారులు అమలుచేయడానికి ప్రయత్నిస్తారని విశ్వసిస్తున్నాము. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే మూడు విశ్వకళాపరిషత్తుల అధికారులు ఈ విషయమై సంప్రతింపులు జరుపుకొని కార్యక్రమాన్ని రూపొందించ గలరని ఆశిస్తున్నాము.

ఇక నూతన పట్టభద్రులకు డాక్టరు రామకృష్ణ రావు గారిచ్చిన సలహాను పట్టభద్రులైన వారికంటే, విద్యార్థులు, వారి సంరక్షకులు విద్యారంభదశలోనే పాటించడం ముఖ్యం. విద్యావిధానాలకు, విశ్వవిద్యాలయాలకువున్న లక్ష్యాలనంగతి ఎలావున్నా, విద్యార్థులు మాధ్యమిక విద్య పూర్తిఅయ్యేసరికే వారి అభిరుచికి, శక్తిసామర్థ్యాలకు తగినట్లు ఉన్నత విద్యనుఎన్నుకోవలసివుంటుంది. ఒక లక్ష్యం లేకపోవడంవల్లనే విద్య పూర్తి అయిన తరువాత అనేక మంది నిరుద్యోగులుగా వుండిపోవడం జరుగుచున్నది. ఈ లోపాలను ముందు సవరించవలసి వున్నది. రామకృష్ణరావుగారన్నట్లు "నిశ్చితార్థం ఏమీలేకుండా పనిచేసేవారికి అనేక దోషము, యావలూ, కన్పిస్తవి." కర్తవ్యాన్ని, అనుసరించవలసినమార్గాన్ని నిర్ణయించుకోలేని నిస్సహాయస్థితి ఏర్పడుతుంది.

దశాంశ నాణెముల పద్ధతి

ఏప్రిల్ ఒకటి నుంచీ అమలు

న్యూఢిల్లీ, నవంబరు 7: "నాణెముల సంస్కరణ అతిముఖ్యమైనసంస్కరణ ప్రజల యొక్క నిత్యజీవితంలో దానికి అతి సన్నిహిత సంబంధం వుండడమే అందుకు కారణం" అని కేంద్ర రెవిన్యూ, రక్షణ వ్యయంశాఖా మంత్రి శ్రీ ఎ పి జైన్ "భారతదేశపు యొక్క నూతన నాణెముల విధానం" అనే శీర్షిక ప్రచురించిన వ్యాసానికి బ్రాహ్మణ ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు. కొత్త నాణెముల విధానం 1957 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచీ అమలులోకివస్తుంది.

కొత్త నాణెములు 1957 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకివస్తాయి ప్రస్తుతం దాదాపుగా వున్న నాణెములు మూడు లేక నాలుగు సంవత్సరాల వరకూ చలామణీలో వుంటాయి రూపాయి, అర్ధరూపాయి, పావలా నాణేలు ఎట్టి మార్పులేకుండా మామూలుగానే వుంటాయి రూపాయిని ఇది వరకు మూడిరిగా కత్తిరించేవారు కాస్తా 100 పైసాలుగా యిప్పుడు విభజించారు. రెండు, అయిదు, పది, ఏభై పైసాల నాణేలు వుంటాయి.

పాత నాణెములు కొత్త నాణెములు చలామణీలో వుండే సంధికాలంలో మాత్రం కొత్తపైసాలను 'నయా పైసా' అని వ్యవహరిస్తారు. ఈ సంధికాలం గడిచి, పాత నాణేలన్నీ క్రమంగా ఉపసంహరించిన తరువాత ఆ నాణేన్ని నయా పైసా అని గాక మామూలుగా పైసా అని పిలుస్తారు.

దశాంశ నాణెముల పద్ధతి అనేక దేశాలలో అనుసరిస్తున్నారు. భారతదేశం, పాకిస్థానులు తప్ప ఆసియాలోని ముఖ్యదేశాలన్నీ యీ పద్ధతిని ప్రవేశపెట్టాయి. భారత ప్రభుత్వం ప్రణాళికా సంఘంతోను, రాష్ట్ర ప్రభుత్వాలతోను, వివిధ విద్యా, వాణిజ్య సంస్థలతోను సంప్రదించి ఒక మంచి ప్రయోజనకరమైన దశాంశ నాణెముల పద్ధతిని ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది.

ఈ నాణెముల సంబంధాన్ని తెలియచేసి, సులభంగా మార్చుకొనే పద్ధతిని తూచించే జంత్రీలను అందరికీ ఉచితంగా పంపిణీ చేస్తారు.

బెంగుళూరు హత్యావేరం: ముగ్గురికీ ఉరిశిక్ష

న్యాయమూర్తి తీర్పు

బెంగుళూరు, నవంబరు 7: శ్రీ అయ్యంగారితోసహా ఆరుగురు వ్యక్తులను హత్యచేసినందుకు ముద్దాయిలు ముగ్గురికీ మరణశిక్ష విధించినట్లు ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీ జి. సదరాజన్ ఈరోజు తీర్పు ఇచ్చారు.

కృష్ణ, గోవిందరెడ్డి, మునిస్వామి ముగురూ దోషులేనని న్యాయమూర్తి పేర్కొన్నారు. శ్రీనివాసయ్యంగారి 15 సంవత్సరాల పసూరైదైన రంగలక్ష్మిని హత్య చేయడానికి ప్రయత్నించినందుకు పది సంవత్సరాల కఠిన శిక్ష, దొంగతనం చేసినందుకు ఏడు సంవత్సరాల కఠినశిక్ష ఆ కుటుంబంలో ఆరుగురి వ్యక్తులను హత్య చేసినందుకు మరణశిక్ష ముద్దాయిలకు ముగురికీ విధించి, ఈ శిక్షలన్నిటినీ ఏకకాలంలోనే అనుభవించాలని తీర్పు ఇచ్చారు.

ఈ మరణశిక్షను హైకోర్టు ఖాయం పరచవలసి ఉంది.

తీర్పులో ఇట్లా ఉన్నది: జరుగుందు గా పట్టబడ్డ చేసిన హత్యలిది. జాగ్రత్తగా ఆలోచించి, నిర్ణయించి ఈ హత్యలు చేశారు. తమ్మిందదగు కారణం అనే దొక్క టయి నా ఈ నేరం సందర్భంలో కనిపించదు. ముద్దాయిలకు అనుకూలంగా ఉన్నదని చెప్పదగిన హేతువు ఒక్కటికూడా లేదు. ఇటువంటి హేతువులేనాలకు నిబంధనలు అనుసరించి మరణ శిక్షపై నంతే ఎక్కువ శిక్ష విధించాలి"

"నిజానికి నేను కొట్టగా యోచించి ప్రత్యక్షమైన హత్యకు చేయగలేదు. ఆలోచించి హత్య చేశారు. ఒకర్ని కాగా కొట్టారు. అందరు బలముగుగు ముద్దాయిలూ నిర్దోషులను కొట్టారన్నది నిరూపణమవుతున్నది"

"ముద్దాయిలపై దోషిగా నగలు శ్రీ శ్రీనివాస అయ్యంగార్ చేతనీ, కృష్ణ, మునుస్వామి పలువురను కొన్నారనీ, శ్రీ అయ్యంగారి ఇంట్లో దొంగతనం చేసి వారిని బంధించి హత్యచేశారనీ అవడానికి ప్రబల సాక్ష్యం ఉన్నది శ్రీనివాసయ్యంగార్ ఇంటినుంచి నగలను కాజేయడానికి హత్యచేశారనడానికి కూడా బలమైన సాక్ష్యం ఉన్నది ఆ యింట్లో ఇలా కాదుగా పడిచేసిన కండి వస్తువులపై కనిపించిన వేలిముద్రలనుబట్టి నేరం జరిగినప్పుడు ముద్దాయిలు ఆ యింట్లో ఉన్నారని నిరూపితమయింది"

శ్రీ వేలూరి శ్రీనివాసయ్యంగార్ 74 సంవత్సరాల వృద్ధుడు. కదలలేనివాడు ఈ ఘోరం జరిగినప్పుడు ఆయన మంచంలో ఉన్నాడు. ముద్దాయిలలో ఎవరికీ ఆయన ఎటువంటి కక్షయూ కలిగిందలేదు. ఆయనకుపై అసలు ఆ ఇంట్లోని వారెవరూ ముద్దాయిలలో ఎవరికీ ఎటువంటి హాని కలిగించలేదు. పోతే శ్రీ శ్రీనివాసయ్యంగార్ భార్య పంకజమ్మ కొడవని ఆయన ఇంట్లో అన్నిగదులూ, అంతా రోళ్ళు, ఖరీదు వస్తువులూ ఉండడమే ముద్దాయిల దృష్టి లో శ్రీ శ్రీనివాసయ్యంగార్ చేసినపాపం. శ్రీ శ్రీనివాసయ్యంగార్ని గాని, ఆ ఇంట్లో ఇంకొకరి నెవరినైనా గాని దండపడంతో నే ముద్దాయిలు దొంగతనం చేయడమే హత్యకు, ఆయనకన్నా బట్టి ఆ ఇంట్లోని వారిని కొట్టి చేతులూ కట్టివేసి కళ్ళకు గుడ్డలుకట్టి కదలకుండా ఎత్తుకునిపోయి ఉండవచ్చు. కాని, తమపని చేసుకుపోవడానికి వీలుకాక హత్యాస్థానంలో హత్యం ఇవ్వడానికి వీలులేకుండా ముద్దాయిలు ఆ ఇంట్లోవాళ్లను చంపారు.

ఇప్పపువ్వు అమ్మకం

అదువు చెయ్యాలని విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 8: ముద్యబిసేర విధానం జరుపదం కొనడానికి ఇప్పపువ్వు, పిందులియ్యం అమ్మకం, నిలవలకు అదుపుచేయడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ ఎ. నీలాద్రిరావుపెద్ది విజ్ఞప్తి చేశారు.

ఇప్పపువ్వును నిలవచేసి కొనుగోలు తయారుచేస్తారని విజ్ఞప్తిలో ఇట్లా విచరించారు: "ప్రజలు బాగా సహకరించక పోవటంవల్ల నైతేనేం, అధికారులు చూచీ చూడనట్టు వ్యవహరిస్తున్నందువల నైతేనేం ముద్యబిసేర విధానం జరగటంలేదు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి, అధికారులతో సంప్రదించి లోపాలను సవరించేందుకు మేము కొన్ని గ్రామాలలో పర్యటించి ప్రచారం చేశాం. ఇప్పపువ్వు, ఆకుపువ్వుల తోటి కొనుగోలులో ఎక్కువభాగం తయారవుతున్నది. పక్కగ్రామంగా ఇప్పపువ్వును అమ్ముతున్నారు వీటి వ్యాపారస్తులు కొనుకొని. అటువంటి పంపకాలు ఉద్యోగిగా కాకుండా అమ్మకం ఉన్నది. కొంతకాలం నిలవ చేసిన ఇప్పపువ్వు పక్కగ్రామంగా పనికి రాదు. అక్రమంగా పూలు తయారు చేసేందుకే దీనిని అమ్ముతున్నారు. ఆకుపువ్వుకూడా ఇంతే ఇటీవలి పర్యటనలో అప్పటి ముద్యబిసేరాశాఖ మంత్రికి ఈ పువ్వును నిలవ చేసిన పద్ధతిని గిడ్డంగిని చేసి యాచించగా ఊ కొండింటి వ్యాపారాన్ని అదుపులో పెట్టే యత్నాలు చేయిస్తానని, అయిన చెప్పారు. కాని ఇంతవరకూ ఏమీ జరగలేదు. ఇప్పపువ్వు, ఆకుపువ్వు వ్యాపారాలను అదుపు చేయించి ఇంకా కట్టుదిట్టంగా ముద్యబిసేర విధానాన్ని పోలీసు అధికారులు అమలుజరిపి ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను"

జన్మదినోత్సవం జరపవద్దని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 8: ప్రధాని శ్రీ నెహ్రూ తమ జన్మదినోత్సవం (నవంబరు 14) జరపవద్దని, మామూలుగా ఆరోజున శిశుదినోత్సవం మాత్రమే జరపవలసిందనీ భారతీయులకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ పరిస్థితులు విషమంగా ఉన్నప్పుడు జన్మదినోత్సవాలు జరపడం అనుచితం అన్నారు.

ఆరోజున ఏవిహుమతులూ స్వీకరించబోరని చెప్పారు ఎవరైనా, ఏమైనా పంపితే, శిశు నిధికి ఇచ్చేస్తారట.

రాజమండ్రిలో సహకార సప్తాహం

రాజమండ్రి, నవంబరు 6:— శ్రీ కొండ్ర వీరన్న అధ్యక్షతన కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో 8వ తేదీనుండీ సహకార సప్తాహోత్సవాలు ప్రారంభమయ్యాయి. సహకార సంస్థల సంయుక్త రిజిస్ట్రారు శ్రీ జి. విశ్వనాథశాస్త్రి ఉత్సవాలను ప్రారంభించారు.

మొదటి జాతీ పథకం ఆచార్య జాన్మెర్ల వెంకటరావు అధ్యక్షతన జరిపించారు. శ్రీ యు ఈ ఆర్ వ్యాసి లింగరాజు, సహకార కార్యదర్శి రావు జాయయ్య, మద్దూరి శివరామకృష్ణయ్య ఉపన్యసించారు. రెండవరోజు పథకం శ్రీ బాబ్జీరావు జాతీయాధ్యక్షతన జరిపించారు. డాక్టరు తోలేటి కనకరాజు విద్యాలయాలలో సహకారోద్యమం వ్యాప్తిని గురించి ప్రసంగించారు. మూడవరోజు కార్యక్రమానికి శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఉదితా శేషగిరిరావు, చిట్టూరి ప్రభాకరచౌదరి సహకార సంఘాలద్వారా చిన్న పరిశ్రమలకు కలిగే ప్రయోజనాలను తెల్పారు. శ్రీ మంచిరాజు చంద్రశేఖరం మాట్లాడుతూ ప్రస్తుతం సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులలో సహకార భావం కనుపించటం లేదని విమర్శించారు. శ్రీ ఎస్ రామారావు తమ సూచనలను తెల్పారు.

బ్రిటన్ ఫ్రాన్సుల దాడుల విరమణ

(1వ పేజీ 2వ కాలం తరువాయి)

పశ్చిమ దేశాలలో భద్రతకుండవలసిన సమతూకం జరపాలనీ, ఈ సమతూకంలో విదేశాంగమంత్రులు పాలుపంచుకోవాలనీ ప్రకటించి ప్రభుత్వం సమితి కార్యదర్శికి, రుండలి అధ్యక్షునికి సూచించింది

శిశాయ్ నించి తప్పుకోవాలి

బ్రిటన్ హెచ్చరిక, ఇజ్రేల్ నిరాకరణ

లండన్, నవంబరు 7: ఈజిప్టు కొందిన శిశాయ్ ద్వీపకల్పంనుంచి "తక్షణం" ఇజ్రేల్ సైన్యాన్ని ఉపసంహరించాలని బ్రిటిష్ ప్రభుత్వాధికారి ఒకరు ప్రకటించారు.

శాంతి ఒప్పందానికి ముందు ఇది అవసరం అని పేర్కొన్నారు

శిశాయ్ ద్వీపకల్పంనించేశాక, గాజా కూడా వెంటనే ఖాళీచేయాలా అని విలేకరులు ప్రశ్నించగా, అధికారి జవాబివ్వలేదు.

(గాజాను 1948 లో ఈజిప్టు ఆక్రమించుకుంది. ఇది ఈజిప్టుకు ఉంటే మరకు పైన 1949 ఇజ్రేల్ ఈజిప్టు యుద్ధవిరామ రేఖ ఏర్పడింది. గాజా కొరకే కాదాలని మొదట ఇజ్రేల్ పట్టుబట్టినా పాలస్తీనాదేశే పోయింది)

శిశాయ్ ద్వీపకల్పం నించి ఉపసంహరించేది లేదని ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డా మీర్ బ్రిటిష్ రాయబారికి స్పష్టంగా తెల్పేశారు.

పైగా ఒకవైపు కాదు కాదని శిశాయ్‌లో సైనిక గవర్నరుగా జాకోబ్ ఇజ్రేల్ నియమించింది.

హామర్షెల్డ్ ప్రకటన

న్యూయార్కు, నవంబరు 7:— బ్రిటన్ ఫ్రాన్సుల యుద్ధ విరామ అంగీకారాన్ని శ్రీ హామర్షెల్డ్ విన్నరాత్రి పత్రికా సమావేశంలో ప్రకటించారు.

ఈడెన్ పరతులు

యుద్ధవిరామానికీ, పర్యవసియాలో శాంతి రక్షణకు, అంతర్జాతీయ రక్షణ దళం పాలనకూ ఇజ్రేల్ ఈజిప్టులు మంగళవారం అంగీకరిస్తే నే అని శ్రీ ఈడెన్ పరతు పెట్టినట్లు శ్రీ హామర్షెల్డ్ తెలిపారు.

(ఈజిప్టు, ఇజ్రేల్ నుంచే యుద్ధవిరామ ఆజ్ఞలకు సమ్మతించాయి.)

ఆత్మరక్షణకు తప్ప ఇంక పోరాటం జరగదని శ్రీ ఈడెన్ ఇచ్చారట.

సూయజ్ కాలువలో అడ్డంపడుల తొలగించడం అవసరమని శ్రీ ఈడెన్ శ్రీ హామర్షెల్డ్‌కు ప్రాసిన లేఖలో తెలియపరిచారు. తొలగించడం అత్యవసరం అన్నారు. తమదళాలను ముంచి బ్రిటిష్, ఫ్రెంచిసైన్యాలు నిష్క్రమణలు పిల్లాయి.

అంతర్జాతీయ రక్షణదళం నిర్మాణానికి కాదు తయారుచేసిన పథకాన్ని పర్యవేక్షణమని కూడా పిస్తే, పర్యవేక్షణలో శాంతిరక్షణకు అని పేర్కొన్నారు కాబట్టి ఇంకొకటి పర్యవేక్షణకూడదని భారతప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

అయితే దురాక్రమణను అపలేకపోయిన విశ్వరాజ్యసమితి నిస్సహాయ స్థితిదృష్ట్యా రక్షణ కర్యను పరికిలిస్తున్నారు

సూయజ్ పరిస్థితివల్ల భారతదేశం ఆర్థిక పరిణామాలు ముఖ్యంగా పెట్రోలు పరుపలా కీడించేప్రమాదం. ఈ అంశాలను ఒక ఉపసంఘం రెండు రోజులుగా పరిశీలిస్తున్నది

పరిస్థితి కొంత మెరుగే

నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబరు 6: పశ్చిమాసియా పరిస్థితులు కొంత మెరుగే అని శ్రీ నెహ్రూ శాంతిదూతల సంస్థకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

మూడురోజుల క్రితం ప్రపంచం భయపడ్డ ప్రమాదం యుద్ధానికి అవస్థ కలుగుతుంది. అది సంభవిస్తే పరిణామాలు ఘోరంగా ఉండేవని శ్రీ నెహ్రూ అన్నారు. ఆదృష్టి యుద్ధ పరికరాలు మూడవవాళ్ళని నిర్మూలించగలవు.

భారతదేశం ఎటువంటి పరిస్థితులు వచ్చినా నిలబడగలదని శ్రీ నెహ్రూ అన్నారు. ఆహారం పన్నుద్ధిగా పండించాలి. మన అవసరాలకు పరాయిదేశాలపై ఆధారపడ్డం ప్రమాదకరం. సంకల్పమే ఉంటే మనకు చాలినంత ఆహారం పండించుకోగలం.

ఆహారం పన్నుద్ధిగా ఉత్పత్తి చేసుకోడానికి, కర్షకుల జీతరాతలు పరదడానికి కర్షక సహకార సంఘాలు అవసరం అని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే బలవంతాన కర్షకులను సహకార సంఘాల్లో చేర్చాలని మాత్రం సంఘర్షణే తప్ప మరో భావించకుండదు. వారికి బోధించి, సమ్మతం కలిగించి సహకారోద్యమాన్ని బలపరచాలి.

ఇంకుడు పూర్వ సహకారోద్యమం మూలాలన్నారు.

సమితికి విజయం

కొలంబో, నవం 7: ఈజిప్టు యుద్ధవిరామ నిర్ణయం విశ్వరాజ్యసమితికి గొప్ప విజయం అని సీలంలో ప్రధాని శ్రీ భండారనాయకే హర్షించారు.

యుద్ధ విరామ ఆ దేశానికి సమ్మతిస్తూ పరతుపెట్టింది.

విశ్వరాజ్య సమితి తీర్మానాన్ని ముందుగా బ్రిటను ఫ్రాన్సులు అమలు జరపాలని ఈజిప్టు ప్రభుత్వం శ్రీ హామర్షెల్డుకు లేఖ వ్రాసింది. ఈ ఆక్షేపం ప్రకారం ఐదు పరతులు ముందు అమలు జరగాలి అవి:

1. సెంటు కాలువాధ్యాన్ని విరమించాలి
2. 1948 యుద్ధ విరామసంధి ప్రకారం పరిహద్దులోకి ఎవరి సైన్యాలను వారు ఉపసంహరించుకోవాలి.
3 పశ్చిమాసియా రాజ్యాలకు సమితి పభ్యులైన రాజ్యాలు సైన్యాన్ని, సైనిక సామగ్రిని పంపడం ఆపెయ్యాలి.
4. సూయజ్ కాలువలో రవాణా స్వేచ్ఛగా సాగనివ్వాలి.

రష్యా రాయబారితో నాసర్ సమాలోచన

న్యూఢిల్లీ, నవం 7: ఈజిప్టు అధ్యక్షులు శ్రీ నాసర్ నిన్నరాత్రి రష్యా రాయబారి శ్రీ కిసిలేవ్‌తో గంటసేపు పలు సమాలోచనలు జరిపారు.

రష్యా బెదిరింపు అమెరికా జంకు

న్యూయార్కు, నవంబరు 7: ఈజిప్టుపై దురాక్రమణను బలప్రయోగంతో అణచివేయిస్తామని రష్యా ప్రధాని బెదిరించినందుకు, నిజంగానే అంతే పనీ జరుగుతుందని అమెరికా భయపడి, యుద్ధ విరామానికి బ్రిటన్‌ని బలవంతాన ఒప్పించిందని "న్యూయార్కు టైమ్స్" పత్రిక తెలుపుతోంది.

అమెరికా నిన్న తన విరామ ప్రతాన్ని కూడా అవసరానికి సిద్ధపరిచింది.

పశ్చిమాసియాలో రష్యా జోక్యం

నెహ్రూకు బుల్గానిన్ వివరీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 6: పశ్చిమాసియాలో నిజమైన పరిస్థితిపై తమ అభిప్రాయాన్ని వివరీకరిస్తూ రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్ భారత ప్రధాని శ్రీ నెహ్రూకు లేఖ వ్రాసినట్లు తెలుస్తోంది.

ఈజిప్టు మహాప్రదేశాలను ఆక్రమించుకోగలదని బ్రిటన్ ఫ్రాన్సులకు చేసిన హెచ్చరికను శ్రీ బుల్గానిన్ వివరీకరించారట.

బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రేల్ రాజ్యాలను దురాక్రమణనుంచి విరమించేలా శ్రీ నెహ్రూను తమ పరపతి వినియోగించవలసిందని శ్రీ బుల్గానిన్ విజ్ఞప్తి చేశారని తెలుస్తోంది.

నిన్నటి రష్యా హెచ్చరికలు ఫిల్లీలో తీవ్ర ఆందోళన కలిగించాయి.

బ్రిటన్ ఫ్రాన్సులు జోక్యం చేసుకోడమే తప్ప ఇంక రష్యాకూడా జోక్యం చేసుకోడం మరీ తప్పు ఒక తప్పుకి తప్పు చాటికి ఇంకొకటి పర్యవేయడమేనని భారతప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

అయితే దురాక్రమణను అపలేకపోయిన విశ్వరాజ్యసమితి నిస్సహాయ స్థితిదృష్ట్యా రష్యా కర్యను పరికిలిస్తున్నారు

సూయజ్ పరిస్థితివల్ల భారతదేశం ఆర్థిక పరిణామాలు-ముఖ్యంగా పెట్రోలు పరుపలా కీడించేప్రమాదం. ఈ అంశాలను ఒక ఉపసంఘం రెండు రోజులుగా పరిశీలిస్తున్నది

అసవారిష్టాలకు అరిష్టం పదలతేదా?

ఆర్యా, ఆయుర్వేదవైద్యులు అసవారిష్టములను మద్యనిషేధ చట్టమునుండి తొలగించుటలు ఆంధ్రప్రభుత్వంనుంచి నుండిలి తీర్మానము చేసినదని మీపత్రికలో గడచిన ఒక వార్త ప్రకటించినది. అది నిజమేనని నమ్మియుంటిమి తరువాతి చాలా వైద్యసంఘములు ప్రభుత్వమును అభినందించుచూ తీర్మానములు చేసియున్నవి. వైద్యపత్రికలు సంపాదకీయములే ప్రాసి తమ కృతజ్ఞతను సంతోషమును వెల్లడించినవి.

వైద్యలోకమంతా యీ పీడ ఒకటి పోయినదని అమితానందభరితులైరి తీరా విచారించిచూస్తే ఆంధ్రప్రభుత్వం మంత్రిమండలి చేసిన తీర్మానం నేటి వరకు కార్యరూపంలో ప్రవేశపెట్టలేదనియు, కనీసం గెజిట్‌లో కనుబరచ కేయడం లేదనియు తెలియవచ్చినది.

ఈ విషయమై దయార్హులు చేయుగా ఆ తీర్మానమును తొక్కివేశారనియు అది గెజిట్‌లో పడదని కార్యరూపంలో ప్రవేశపెట్టబడదనియు తెలియవచ్చుచున్నది ఆ ప్రభుత్వ మంత్రిమండలి తీర్మానాలకి, ప్రభుత్వ కార్యదర్శుల దృష్టిలో ఎంత విలువ యున్నదో దీనినిబట్టి మన తెలుసుకోవచ్చును కనుక పూర్వము శ్రీ రాజగోపాలాచార్యుల వారి ప్రభుత్వంలో శ్రీ లక్ష్మీపతిగారి కార్యకర్తృత్వంలో కేవలమండీ నిషేధం తొలగిస్తున్నామని చెప్పారు. అంతే. అదేపని మరల ఇప్పుడు యిలా జరిగింది

కాబట్టి "అసవారిష్టముల నిషేధము తొలగలేదు. ఆ బాధ మీకు విరగడ కాలేదు. అసవారిష్టముల నిషేధం మద్యనిషేధచట్టంలో మామూలు ప్రకారంగానే ఉంటుంది

తెలవాడ, నమస్కారాయ

ముక్తేశ్వరం కొత్తపేటరోడ్డు

ఆర్యా, ముక్తేశ్వరంనుండి, కొత్తపేట వంతెనవరకు, కాలువగట్టు వెంబడి కొత్తరోడ్డుకట్టుటకు ప్రభుత్వము పూనుకొన్నదనుకు, ఆనందము. ఈ రోడ్డు నిర్మాణము వల్ల, రహదారి సౌకర్యం మెరుగని పెక్కు గ్రామవాసులకు, ఇతర ప్రయాణీకులకు, వ్యాపారులకు మొదలగు అనేకులకు నుండికి అనువిత్తము గొప్ప సౌకర్యము చేకూర్చును.

ఈ రోడ్డు ముక్తేశ్వరంనుండి కొత్తపేట (బోడిపాలెం) వంతెనవద్ద, పాలకొల్లు - అమలాపురం రోడ్డుకు కలుపబడుచున్నది ఇందుకు అవసరమగు భూమిని (అనగా 110 లింకులు వెడల్పున) వ్యాధీపడుచుకొనుట నిమిత్తం రహదారులశాఖ శాఖ్యక్షులు తీర్మానం చేయుటయు, ముక్తేశ్వరం నుండి, పాలకొల్లు - అమలాపురం రోడ్డుకు కలుపబడుచున్నది ఇందుకు అవసరమగు భూమిని (అనగా 110 లింకులు వెడల్పున) వ్యాధీపడుచుకొనుట నిమిత్తం రహదారులశాఖ శాఖ్యక్షులు తీర్మానం చేయుచున్నారు.

అయితే ఇందులో కొన్ని అసంబద్ధములు గోచరించుచున్నవి. ముక్తేశ్వరం నుండి వాడపాలెంవరకు, కొత్తపేట కాలువగట్టువెంబడి నే (కాలువగట్టున యిండ్లుండున్న గ్రామములవద్దనూ తమ యిండ్లు కూలందుటకు గ్రామస్థులు వ్యవసాయకట్టునుండి రోడ్డునిర్మాణమునకు ఏర్పాటు చేయుదురు) ఏలూరువద్దా రోడ్డు కవరవరకు భూమిని స్వాధీనపరచుకోవలసి యేయున్నది. వాడపాలెంనుండి కొత్తపేట (బోడిపాలెం) వంతెనవరకు ఇంకు మీంతు కి శేక 3 మైళ్లు కాలువగట్టు మూలమలుపులు. ఈ మార్గమునందు గ్రామములు లేవియేలేవు. అదియునుగాక వాడపాలెంనుండి, కొత్తపేట వంతెనవరకు కాలువగట్టువెంట రహదారికూడ అవసరమునందు రహదారికి అవసరమునుండి ప్రభుత్వములో రోడ్డునిర్మాణము ఎందుకు పూనుకోవలసియున్నదో తెలియదు ఈ 3, 3 మైళ్ల రోడ్డు నిర్మాణము అవసరవ్యయకారణమగుగాక, అంతి దూరములోను కాలువ ప్రక్కన్న భూములు (110 లింకుల వెడల్పున) తీసుకొని, బహుస్వల్ప భూములగల అసామీలకు, కనపట్టములను, అవసంతృప్తిని కలిగించుటమాత్రమే యగును. పాలకొల్లు - అమలాపురం మెయిన్ రోడ్డుకు, వాడపాలెం గ్రామమునుండి కలవిన ఇళ్లు రోడ్డు వారి రోడ్డు ఒకటి (ఒక మైలు పొడవు గలది) యిటివరలో నుండిన్ని యుండనే యున్నది అందువల్ల ముక్తేశ్వరం నుండి వాడపాలెం వరకు కొత్తగా రోడ్డు నిర్మాణముచేసి, ఆటవుండి వాడపాలెం-కొత్తపేట వరకు రోడ్డులో కలిపివేసినట్లో, ప్రభుత్వమునకు చాలా డ

ఈజిప్టు అనుమతితోనే సమితిదళాల రక్షణ

హామర్షెల్డ్ సూచన: సైన్యాన్ని పంపడానికి ఢిల్లీ పరతు

న్యూయార్కు, నవంబరు 6: ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పశ్చిమాసియాలో శాంతిరక్షణకు పంపాలని నిర్ణయించిన అంతర్జాతీయ రక్షణ దళాన్ని, ఈజిప్టు అనుమతి పైనే పంపాలని కార్యదర్శి శ్రీ హామర్షెల్డు సూచించారు.

శ్రీ హామర్షెల్డు సమితి ఆదేశం ప్రకారం తూర్పదేశం నిర్మాణానికి ఒక పథకాన్ని స్థూలంగా తయారు చేశారు.

సమితిదళం నిర్మాణం సమితి నిబంధనలకు అనుగుణంగానే వుండాలనీ, కొరియా యుద్ధంలో మాదిరిగా కాకుండా సమితిదళం సమితి కార్యదర్శి అధికారంలోనే ఉండాలి కాని ఏ రాజ్యం అధికారానికీ లొంగి ఉండకూడదనీ శ్రీ హామర్షెల్డు అభిప్రాయం

బ్రిటిషు ఫ్రెంచి ఆలోచనలు చర్చలు పోరికలోకూడా సమితిదళం చర్చలు ఉండకూడదన్నారు.

ఆ సమితిదళానికి భాష్యాతి వహించే అధికారులందర్నీ సమితే నియమించాలి. వారు సమితి కార్యదర్శి ఆజ్ఞల్నే శిరసావహించాలి. ఇంకనూ బాధ్యులుగా ఉండకూడదు సమితికీ, భద్రతామండలికీ ఈదళం భాష్యాతి వహించాలి

ఈ దళానికి అధిపతి అయినవానికి తగిన స్వాతంత్ర్యం ఉండాలి. పాలస్తీనా శాంతి పర్యవేక్షక అధికారిమాదిరే, సమితి కార్యదర్శి ఆ దేశాలనే అతడు ఆదరించాలి.

ఈ జిప్టు ప్రభుత్వం అనుమతి పొందినతరవాతనే, యుద్ధవిరామ సమయంలో సమితి దళం ఈ జిప్టు ప్రవేశించాలి

పరాయి సైన్యాల ఉపసంహారణకు ముందు తదుపరి శాంతిని పరిరక్షించడానికి ఈ దళం పనిచేయవలసి వుంటుంది. సమితి తీర్మానం ప్రకారం ఇతర నిర్ణయాలను కూడా పాటిస్తున్నదీ లేనిదీ పరిశీలించే బాధ్యతి సమితి దళంపై ఉంటుంది. ఈ కర్తవ్య నిర్వహణకు అవసరమైనవే తప్ప ఇతరత్రా సమితి దళానికి ప్రత్యేక హక్కులూ అధికారాలూ ఉండవు ప్రాథమిక అధికారాల సహకారంతో, సమితి దళం తన కర్తవ్యం పెరవేర్చాలి

పరిశీలక సంఘంతోనే భారమైన కర్తవ్యాన్నే ఇది నిర్వహిస్తుంది, కాని శాశ్వతంగా సైనికదళాల మోహరింపు అధికారం తీసుకోకూడదు

శాంతి పరిరక్షణలో ఇతరరాజ్యాల సైన్యాలు తగిన రీతిగా సహకరిస్తాయనే అనుమానంతో, శాంతిరక్షణకు అవసరమైనంతకంటే మించిన సైనిక చర్యల బాధ్యతలు ఈ దళం స్వీకరించకూడదు

ఈజిప్టు పట్టిపట్టనిపక్షం, సమితిదళం ఎంత ఉండాలో ఇంకా నిర్ణయించవలసిందే

ఈ దళంలో పటాలాల భర్తులను పంపిన దేశాలే భరించాలి

భారతదళం పంపడానికి పరతు

న్యూయార్కు, నవంబరు 7. సమితి కార్యదర్శి విజ్ఞప్తి పైన, సమితి దళానికి భారతి సిబ్బందిని పంపడానికి భారతి ప్రభుత్వం సమ్మతించింది కాని, "సురాక్రమణను క్షమించరాదనే" పోరాటం ఉంటే మే పంపగలరని స్పష్టపరిచింది.

బ్రిటిష్ ఫ్రెంచి ఇజ్రేల్ సైన్యాలను వెంటనే ఈజిప్టునుంచి తొలగించే పరతుపై మే భారతప్రభుత్వం సిబ్బందిని పంపుతుంది

సమితిదళం కాల్పుల విరమణ కాకూడదు, శాశ్వతం కాకూడదు అన్న దేశాల సిబ్బంది సమానంగా ఉండాలి

ఈజిప్టు ప్రభుత్వ అనుమతి పై, ఆదేశం అంతటా వ్యవహరించడానికి అనుమతించాలి. ఈ సందర్భంలో వారిస్వేచ్ఛకు అంతరాయం ఉండకూడదు

బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలకు సమితి దళం బాధ్యత వహించి తీసుకుని ఈజిప్టులో స్థిరపడకూడదు.

ఈజిప్టు అభిప్రాయం

బ్రిటిష్ ఫ్రెంచి ఇజ్రేల్ సైన్యాలు ఈజిప్టునుంచి అప్పుడే వెలవు తీసుకునే ధోరణి కనపడ్డం లేదు కాబట్టే, సమితి దళం గురించి ఆలోచించే తీరుగా రాలేదని ఈజిప్టుయిక్ అధికారులు భావిస్తున్నారు.

పది దేశాల సమ్మతి

పాకిస్తాన్, న్యూజిలాండ్, కెనడా, నార్వే, డెన్మార్కు, స్వీడన్, కొలంబియా ఏనో మొత్తం 10 దేశాలు సమితి దళానికి సిబ్బందిని పంపడానికి సమ్మతించాయని తెలుస్తోంది. భారతదేశం, సింహళాలు కొన్ని పరతులు పెట్టి మరీ అమోదించాయి

కెనాడా, చెకోస్లావాకియా కూడా సమ్మతించింది.

అదికార ప్రకటనలేదు

నికోషియా, నవంబరు 7: నిన్నరాత్రి—అర్ధరాత్రి—యుద్ధ విరామం ఆజ్ఞ అమలు జరిగిందో లేదో—ఉదయం 9-30 గంటలకుకూడా ఇంకా అధికారరీత్యా తెలియలేదని బ్రిటిష్ ఫ్రెంచి సంయుక్త కార్యాలయం చెప్తోంది.

పంచాయతీసభ్యుని దగ్గరసారా

విడవపోలు, నవంబరు 3: పోలీసు అధికారి శ్రీ గిరీజ్ ఇటీవలపెట్టిపేట గ్రామం మీద దాడిచేసి ఒక పంచాయతీ సభ్యుని దగ్గర, మరోవలుగురు ఇతర వ్యక్తులదగ్గరా ఉన్న సారాను స్వాధీనపరుచుకున్నట్టు వార్త వచ్చింది.

అమెరికా దూది ధరలపై జాబితా అడుతున్నారనే నేరం మీద పోలీసులు మరోఆరుగురు గ్రామీణులను నిర్బంధించి వారిదగ్గర లభించిన సుమారు వంద పౌండ్లు అయిల్ పుసామ్మును స్వాధీనపరుచుకున్నారు.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్ర ప్రదేశ్.

టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సి కెనాల్ డివిజన్, కర్నూలు వారిచే ఈ దిగువ నుదహరించిన చోట్ల "కె సి కెనాల్‌కు అభివృద్ధి పనులకు, కాలువకు క్రిందివైపుకు యిరు ప్రక్కల మట్టి పనిచేయుటకు ఒడ్డులనుకట్టి సిమెంటు కాంక్రీటుతో కెనాల్ లైనింగ్ చేయుటకు" సీలు వేసిన టెండర్లు 29-11-56 వ తేదీ 3 గంటల వరకు కోరబడుచున్నవి.

క్రమ సం.	పని పేరు స్థలము.	చేయవలసిన మట్టి యొక్క సుమారుపరిమాణ	టెండరించ వలసిన బయానా.
1.	ఈ దిగువ చోట్ల కె సి కెనాల్ అభివృద్ధికి, కెనాల్ క్రింది భాగం యిరు ప్రక్కల, ఒడ్డున మట్టిపోయుటకుగురియు సిమెంటు కాంక్రీటుతో కెనాల్ లైనింగ్ చేయుట రీచ్ 52/40 నుండి 52/60	రు. 1,00,000/-	రు. 2,5000/-
2.	,, 58/0 నుండి 58/40	రు. 2,00,000/-	రు 5,000/-
3.	,, 57/40 నుండి 58/0	రు. 2 00 000/-	రు. 5,000/-
4.	,, 62/40 నుండి 63/0	రు. 2,00,000/-	రు. 5,000/-
5.	,, 63/0 నుండి 63/40	రు 2,00,000/-	రు 5 000/-
6.	,, 71/60 నుండి 72/0	రు 1,00 000/-	రు 2 500/-

టెండర్లు డిపార్టుమెంటు ఫారములలో నుండవలెను పదరు ఫారములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు. డి కె సి కెనాల్ డివిజన్ వారికి దరఖాస్తుచేసి రు. 5-1-8 (డబ్బు వాపసుయివ్వబడదు) ప్రతి రీచ్ 1 కి అనుక్రమం పత్రాలతో సహా చెల్లించి చోట పొందవచ్చును. టెండరు ఫారములు 15-11-56 నుండి 26 11-56 మధ్యాహ్నము వరకు విక్రయింపబడగలవు 26 11-56 వ తేదీ దాటిన తరువాత టెండరు ఫారముల కొరకు వచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవు టెండరుదారులు పదరు టెండరు డాక్యుమెంట్లను చూడదలచినచో పై ఆఫీసు పనిచేయు దినములలో 15 11-56 వ తేదీనుండి చూడవచ్చును.

15-1-1957 తేదీనుండి పై కాలువ నీటి పనులు ఆపివేయబడి తిరిగి 15-6-1957 తేదీన తెరవబడును. ఈ మధ్యకాలములో పై కాలువకు చేయవలసిన అభివృద్ధి పనులన్నియు ముగియవలెను

తదితర వివరములు ఎగ్జిక్యూటివ్ యింజనీర్, కె సి కెనాల్ డివిజన్ కర్నూలు వారివద్దనుండి పొందవచ్చును.

(సం) ఎమ్ సి. తిరునారాయణన్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు. డి. కె. సి. కెనాల్ డివిజన్, కర్నూలు.

సమితి విద్యావిజ్ఞానికి సంస్థ సమావేశంలో రాష్ట్రపతి స్వాగత ప్రసంగం

బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలుపోవాలి

సమితికి ఆసియా ఆఫ్రికా తీర్మానం

న్యూయార్కు, నవంబరు 7 ఇవాళ జరుగనున్న సమితి సర్వసభ్య సమావేశంలో వెంటనే బ్రిటిష్ ఫ్రెంచి ఇజ్రేల్ సైన్యాలను ఈజిప్టునుంచి తొలగిపోవాలని ఆదేశిస్తూ, ఆసియా ఆఫ్రికా రాజ్యవర్గం ఒక తీర్మానం ప్రవేశపెడుతున్నది.

సమావేశం విన్న రాత్రే జరగవలసింది. కాని బ్రిటిష్ ఫ్రాన్సులు యుద్ధ విరమణకి అజ్ఞ ఇచ్చినందువల్ల ఇంకా తొందరలేదని సమావేశం రాత్రికి బదులు శుక్రవారం జరపవచ్చని నిర్ణయించారు.

ఆసియా ఆఫ్రికా రాజ్యాల తీర్మానంలో ఈ అంశాలున్నాయి.

1949 యుద్ధవిరామ సంధిని పాటించాలనీ ఆ ప్రకారం తన సరిహద్దులోకి తన సైన్యాన్ని ఉపసంహరించుకోవాలనీ ఇజ్రేల్‌ను ఆదేశించాలి బ్రిటిష్ ఫ్రాన్సులను తమ సైన్యాలను వెంటనే ఈజిప్టునుంచి తరలించాలని ఆదేశించాలి.

ఈ తీర్మానాన్ని సమితి ఆమోదిస్తే 24 గంటల్లోగా ఈ ఆదేశాలను ఆ రాజ్యాలు ఎంతవరకు పాటించాయో కార్యదర్శి నివేదించాలి

సమితి శుక్రవారంనాడు పశ్చిమ జర్మనీయా, హంగరీ సమస్యలు రెండింటినీ చర్చించడానికి ఏర్పాటయింది.

అభివృద్ధికి తోడ్పడండి

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7: "జిల్లా కార్యదర్శి కాశీనాథుని జాగేశ్వరరావు, శాసనసభ్యులు కొండా వెంకటప్పయ్య, శ్రీయుతులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలైన జాతీయుల తపోఫలమూ, ఆంధ్రుల చిరకాల వాంఛితమూ అయిన పరిపూర్ణ ఆంధ్రరాష్ట్రం నిజంచినది రాష్ట్రం ఇవ్వాలనే నిర్ణయం అదివరకే జరిగినా అనురక్తి పాటించి శ్రీరాములుగారి ఆత్మార్పణం వల్ల రాష్ట్రం కొంచెం త్వరగా వచ్చింది ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి ఇంకా బాగా పంటలు పండించి, వస్తువులను ఎప్పుడు తగ్గాయదనేసి విశాలాంధ్ర సౌభ్రాతృత్వపు దలతో కుటీరాగట్టు చేసే కృషిలో ప్రజలు పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నాను" అని డాక్టరు రామకృష్ణరావుగారి రేడియో జక్షరం మేడ్ నగరంలో విన్న జరిగిన సభ్యుల సభలో ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి బాలోద్యానవనానికి శ్రీకృష్ణ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు గ్రామస్థుల రేడియోకు డాక్టరు రామకృష్ణరావు ప్రారంభోత్సవం చేశారు.

కళా పారిశ్రామిక కేంద్రం పద్మపరిశీలనాళా సహాయ డైరెక్టరు డాక్టరు ఆర్ వి. రావు జాయపలకు స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షులిద్దరు జాయపలకు పలువురు స్వాగతం చెప్పి పూలదండలూ సన్మాన పత్రాలూ సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ జి వి భిట్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశన్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె అచ్యుతరెడ్డి శ్రీయుతులు పి. హనుమంతరావు, పి. పుల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎమ్. సుదర్శనరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ బిందుమాధవ లచ్చారావు, ప్రచార శాఖాధికారి శ్రీ కపిల కాశీపతి మొదలైనవారు సభకు వచ్చారు

పురపాలక సంఘం తరపున శ్రీ ఎమ్ సుదర్శనరావు, పర్షద సంఘం తరపున శ్రీయుతులు పై వరసీంహులు, కె పద్మనాభరావు శేరళ రాష్ట్రీకరణ జరగనందుగా నియమితులైన డాక్టరు రామకృష్ణరావుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికీ సన్మాన పత్రాలను సమర్పించారు

మరో సభ నగరానికి, మేడ్ నగరానికి మంచినీటి పథకాలు, విద్యుద్దీపాలను ఏర్పాటు చేయించవలసిందిగా సన్మాన పత్రంలో పురపాలక సంఘం కోరింది.



మూత్న మైసూరు రాష్ట్రానికి రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేసిన సన్నివేశం.

బెంగుళూరు సంగీత నాటక అకాడమీలో ఎథియోపియా రాజు శ్రీ హెయిలీ సెలాసీకి సత్కారం.

ఎథియోపియా రాజుకు ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధాని, ఉపరాష్ట్రపతి స్వాగతం.

రైలుస్టేషనుకు సామగ్రి తరలింపు

విజయవాడలో లారీలు ఏర్పాటు చేసే సంకల్పం

మద్రాసు, నవంబరు 7: విజయవాడ రైలుస్టేషనులో దిగే సామగ్రిని లారీలలో యిళ్ళకు చేరవేసే ఏర్పాటును త్వరలోనే ప్రయోగపెట్టటానికి ప్రాంతీయ రైల్వే వాడకం దార్ల సలహా సంఘం ఆమోదించింది.

రాయపురం డివిజన్ సూపరింటెండెంటుఆఫీసులో నిన్న జరిగినయా సభకు శ్రీ డి వి. పటేల్ (డివిజన్ సూపరింటెండెంటు) అధ్యక్షత వహించారు సుంకాల డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పి వి రిచిరోకూడా హాజరైనారు.

ఒంగోలు స్టేషనులో వెలిఫోను వసతులతో కూడిన భోగట్టా కార్యాలయం ఎర్పాటు చేయడం, విజయవాడలో మనుగడి యిన్ యస్. రైల్వేగూడ్సు షెడ్డుపద్ద కాలివంతెన, గుంటూరు రైల్వే స్టేషను లెవెల్ క్రాసింగుపద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మొదలైన ముఖ్య సమస్యలు యీ సభల్లో చర్చకు వచ్చాయి.

ఒలగోలు స్టేషను, విజయవాడ గూడ్సు షెడ్, కొచ్చిన్ రేవు గూడ్సు షెడ్లలో చెలిపోను వసతు పాయం ఏర్పాటు చేయటానికి విజయవాడలో మరో భోగట్టా కార్యాలయం స్థాపించటానికి సమ్మతించారు ముఖ్యమైన స్టేషనులలో మంచినీరు అదనపుట్రాలీలు చల్లనినీరు సప్లయికి యంత్రాలను ఏర్పాటుచేయ నిశ్చయించారు.

కొరటూరు, మీంజాపురు ముద్దనూరు, పొన్నేరి, రాయల చెరువు తిన్నసూరు, ఎర్రగుంట్ల, కావలి, నిడుబ్రోలు సూరూర్పేట రైల్వేస్టేషనులలో విద్యుద్దీపాలను అమర్చటానికి, కొట్టాపిడి స్టేషనులో అదనంగా మూడవ తిరగటి ప్రయాణీకుల విశ్రాంతిశాలను ఏర్పాటుచేయటానికి, మేడపాడు స్టేషను పునర్నిర్మాణము, గోదావరి స్టేషను రెండో పాట్ ఫారం విస్తరణ, గోదావరి సూరూర్పేట స్టేషన్లలో ప్లాట్ ఫారములను పైకప్పు ఏర్పాట్లు పరిశీలనలో పన్నయికి యంత్రాలను ఏర్పాటుచేయ నిశ్చయించారు.

కొరటూరు, మీంజాపురు ముద్దనూరు, పొన్నేరి, రాయల చెరువు తిన్నసూరు, ఎర్రగుంట్ల, కావలి, నిడుబ్రోలు సూరూర్పేట రైల్వేస్టేషనులలో విద్యు

అమెరికా అధ్యక్షుడు ఎన్నికలలో ఓడిన స్టీవన్‌సన్

ప్రజలపద్ద అధికార హోదాలు పనికిరావు

వ్యవసాయరంగంలో సహకార వ్యవస్థ అవసరం

ఢిల్లీ, నవంబరు 7: ప్రస్తుత పరిస్థితులలో సహకార వ్యవసాయ వ్యవస్థను నెలకొల్పాలనీ, ప్రజలవద్ద ఉద్యోగులు అధికార హోదాలో ప్రవర్తించరాదనీ జాతీయ సహకార సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తెలిపారు.

పార్లమెంటు భవనంలో జరిగిన ఈ సంఘ సమావేశంలో ప్రధాని మాటాడుతూ, దేశంలో సహకారోద్యమాభివృద్ధికి గల పరిస్థితిని వివరించారు

"భారతదేశానికి అపూర్వభవిష్యత్తు ఉండాలంటే ఆహారపదార్థాల ఉత్పత్తి అధికం చేసి, పారిశ్రామికాభివృద్ధికి పూనుకోవాలి భూమిపై అందరూ జీవనోపాధి పొందడం చాలా కష్టం అందువల్ల క్రమంగా పరిశ్రమలను అభివృద్ధి చేసికోవాలి. ఆహారపదార్థాల ఉత్పత్తి అధికం చేయడంలో నవీన పరికరాలను ఉపయోగించడానికి బదులు సహకార వ్యవస్థను ఆదరణలో పెట్టాలి పైపాలో ఈ పద్ధతి ఎంతో జయప్రదమైన ఫలితాలను సాధించింది ప్రస్తుత పరిస్థితులలో సమస్త అవలంబించవలసిన విధానాలలో ఇంతకన్నా మంచి మార్గం మరొకటి లేదు. ఐతే సమస్త క్షేత్రం ఉన్నదనుకోండి. కాని సహకార వ్యవస్థ ప్రయోగంలో మనం విఫలమైతే, ఈ విషయం పరిశీలించవచ్చు మనకు ఇష్టం లేకపోయినా, అందుకు అనుగుణంగా మన్నలను కొన్ని కక్షులు నడిపించవచ్చు"

అధికార ఆర్భాటం పనికిరాదు

"సహకార క్షేత్రాలను వెల్లువల్పవలసిన అవసరాన్ని రైతులకు వచ్చజెప్పాలి దీనివల్ల కలిగే లాభాలను మొదట వారికి తెలియజేయాలి గ్రామస్థులు నీమాట విశాలమనుకొంటే, వారి హృదయాలలో ప్రేమద్వారా స్థానం ఆక్రమించుకోవాలి అంతేకాని పురాతన దౌర్జన్యపద్ధతులు పనికిరావు. నా అనుభవంలో నాకు తెలిసింది ప్రజలు తెలివైనవారు పరిస్థితులను, విషయాలను వారు అర్థంచేసికోగలరు. కాని మీరు మాత్రం బారిపద్ద పెద్ద ఉద్యోగులుగా అధికార హోదాలో మాట్లాడకూడదు. ఎంతో 'నీట్'గా 'సూట్' చేసికొని, 'టై' కట్టుకొని వడితే, గ్రామస్థులు మిమ్మల్ను లక్ష్యం చేయరు. వారిపద్దకు జాతీయ దుస్తులతో వెళ్లండి గడ్డపార, పార తీసికొని పని చేయండి. అప్పుడే మీకూ, ప్రజలకూ సఖ్యం ఏర్పడేది. అప్పుడే ఉద్యోగుల, రైతుల దృక్పథాలలో మార్పు వచ్చేది"

"బ్రిటిషు పరిపాలనాకాలంలో సహకారోద్యమ వ్యాప్తికి చేసిన చట్టాలను మార్చుకోవాలి. ఈ కాపవాలు ప్రస్తుతంలో చాలా అవరోధాలు కల్పిస్తాయి ముఖ్యంగా పంజాబ్‌లో ఈ విషయం స్పష్టంగా తెలుస్తోంది. మన కృషి విజయం సాధించిందని చెప్పడం ఎప్పుడు అంటే మాతృభాషలోనే సర్వవిధాలా అభివృద్ధి పొందినప్పుడే పురాతన పద్ధతులు ప్రస్తుతి ప్రపంచ పరిస్థితుల కనుగుణంగా మార్చుకోకపోతే దేశంలో విప్లవం చెలరేగుతుంది."

బ్రిటిష్ పరిపాలకుల కాలంలో ఒక నూతన తిరగటి అవిర్భవించింది. ఈ తిరగటే ఉద్యోగ తిరగటి ఉద్యోగులు, ఉద్యోగులు ఎక్కడి చూచినా ఉద్యోగులే. దేశం అంతా ఉద్యోగులమయమే. సహకారోద్యమం వ్యాప్తి కావడం తో ఈ ఉద్యోగులు కూడా అడ్డు వచ్చారు. కాని ఇప్పుడు పరిస్థితులన్నీ మారిపోయాయి పెత్తందారీ పద్ధతులను అవలంబించి, ఏ ప్రజాభ్యుదయ ప్రభుత్వమూ విజయం పొందలేదు సహకారోద్యమం ప్రజలనుండి బయలుదేరింది. అందువల్ల ఇప్పుడు మనం అనుసరించే పద్ధతులలో అధికారులు పెత్తందారీతనం ఎంత మాత్రం ఉండడానికి వీలులేదు మనం ఆ పద్ధతులలో నే వ్యవహరిస్తే గ్రామ ప్రజలు ఎవ్వరూ మన పనిమీదనికైనా రారు"

"ఇతర దేశాలను చూసి భారతదేశం నేర్చుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా చైనానుండి మనం ఎన్నో పాఠాలను నేర్చుకోవాలి తక్కిన రంగాలలో అభివృద్ధి మాట అటుంచి. సహకార వ్యవసాయ క్షేత్ర విధానంలో చైనా ఎనలేని విజయం సాధించింది ఈ రంగంలో మనం చైనానుండి నేర్చుకోవలసింది ఎంతైనా ఉంది"

"మనం ఎన్ని ప్రణాళికలను రూపొందించుకొన్నా, అత్యధిక సంఖ్యాకులకు మేలు కలిగేరీతిలో ఉండాలి. ఇతరదేశాలలోని విధానాలను తెలిసికొన్నా, వాటిని అక్కడ అవలంబించినట్లు మనం ఆదరించడానికి వీలు లేదు. ఎందుచేతనంటే అక్కడి పరిస్థితి వేరు; మన దేశపరిస్థితులు వేరు అందువల్ల ఆయా దేశాలలో అవలంబించే విధానాన్ను మన దేశపరిస్థితుల కనుగుణంగా ఆదరణలో పెట్టాలి."

ప్రజలకు సరిపోయే జీవనమే లేదు

"మనదేశంలో ప్రస్తుతం అత్యధిక సంఖ్యాకులు భూమిపై ఆధారపడి జీవిస్తున్నారు. కాని అందరికీ సరిపోయే భూమి మనకు లేదు. అందువల్ల వీరిలో కొంతమంది దృష్టిని పారిశ్రామిక రంగానికి మార్చాలి జీవనోపాధికి భూమిపై ఆధారపడే దేశం వీడదేశంగా ఉంటుందనీ, పరిశ్రమలతో ఉన్న దేశం భాగ్యవంతంగా ఉంటుందనీ అందరకూ తెలిసేందే సరిపోని భూమిపై జీవనోపాధి పొందాలని ప్రజలంతా ప్రయత్నిస్తే, సాధ్యంకాదు. మనం ఆ విధానాన్నే కొనసాగించడానికి చూస్తే, దేశంలో ప్రజలకు తినడానికి తిండి ఉండదు. అలాంటి సమయంలో విప్లవం బయలుదేరుతుంది"

"అత్యవసర పరిస్థితుల్లో దేశానికి భవిష్యత్తు ఉండాలంటే, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని అధికం చేయాలి దేశంలో సరిపోయే అత్యవసర వస్తువులను ఏర్పాటు చేసికోలేకపోతే, అత్యవసర పరిస్థితుల్లో తిక్కన ప్రపంచం వైపుచూస్తూ ఊరుకోలనింకే కాని ఇందువల్ల కలిగే ఫలితం ఏమీ ఉండదు గత కొద్దిరోజులుగా ఈ పరిస్థితిని చూస్తూ వచ్చాం. ప్రస్తుతం ప్రపంచం విషమ పరిస్థితిలో ఉంది. అందువలనే ద్వితీయ ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది ఐతే, వ్యవసాయ వస్తువుల ఉత్పత్తిని అధికం చేయడంలో ఎలాంటి అశ్రద్ధా పనికి రాదు."

అంతకుముందు కేంద్ర ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మాట్లాడారు. ఎనుమతి, దిగుమతి, వ్యాపార, బిల్లులలో సహకార విధానాలను అవలంబించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

జాతీయ నిర్మాణం

రచయితలకు రాధాకృష్ణన్ విజ్ఞప్తి

ఢిల్లీ, నవంబరు 6: దేశ ఐక్యతకు విఘాతం కలిగించే విధానాలను పారద్రోలి, జాతీయ నిర్మాణానికి రచయితలు అంకితం కావాలని ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ సాహిత్య అకాడమీ సమర్పించిన బహుమతులను ఇస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ విజ్ఞప్తిచేశారు.

"భారత దేశంలోని 36 కోట్ల మందిలోనూ కొందరికే ఒకే భావం కలుగచేయడం తమ లక్ష్యంగా రచయితలు భావించాలి. ప్రతివారు తమ విధానంలో ఒక కళాకారుడే. ఒకరు పుస్తకాలద్వారానే, మరొకరు అచ్చు వేయడంద్వారా, మరొకరు ప్రచురించడంద్వారా, మరొకరు చెందువేయడంద్వారా, మనమంతా కలిసి ఎంతో జాగ్రత్తగా కృషిచేస్తేనే మనకు ఫలితం కలుగుతుంది రచయిత మనస్సులో నిష్కళంకంగా ఉండాలి; జీవితంలో అనుభూతిఉండాలి; పదాలపేర్పులో నేర్పుఉండాలి మనదేశంలో ప్రస్తుతం ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు చేయాలని ఉద్దేశించాము అందువల్ల ప్రజల దృక్పథంలో కూడా మార్పు రావాలి. ఇందుకు అనుగుణంగా రచయితలు తమ దృక్పథాలను మార్చుకొని, ప్రజల దృష్టిని మార్చాలి తమ్మ్య దేశంలో చెలరేగిన ప్రదర్శనలు, అల్లరి తర్కలు జాతీయైక్యత ఆవశ్యకతను ఋజువుచేశాయి. తదితరాంశాలు కూడా రచయితలు గురుతర బాధ్యతను వహించవలసి ఉంది"

ఇంగ్లీషు దినపత్రికలలో అందంగా అచ్చువేసినంగుకు మొదటి బహుమతిని కలకత్తాలోని 'సేట్స్‌మన్' పత్రికకు, రెండవ బహుమతిని మద్రాసు నుండి వెలువడే 'హిందూ'కు, 'బొంబాయి నుండి వెలువడే ఫ్రీ ప్రెస్ ఆఫ్ ఇండియా'కు వచ్చాయి. తొలిబహుమతులను ప్రభుత్వం ప్రతి ఏటా ఇస్తోంది.

ఇజ్రేల్‌కు యుద్ధానికి 5 కోట్లు అప్పు

టెల్ అవీవ్, నవంబరు 6: యుద్ధ వ్యయాలకోసం ఇజ్రేల్ ప్రభుత్వం అయిదుకోట్ల ఇజ్రేల్ పౌండ్లు అప్పు తీసుకుంటుందని తెలుస్తోంది.

సమితి విద్యాసంస్థ అధ్యక్ష పదవికి ఆజాద్ ఎన్నిక

తొలగించిన ఉద్యోగులకు పరిహారం ఇవ్వాలని నిర్ణయం

ఢిల్లీ, నవంబరు 6: సమితి విద్యాసాంస్కృతిక సంస్థ తొమ్మిదవ మహాసభకు అధ్యక్షుడుగా భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రెండు సంవత్సరాల క్రితం డైరెక్టర్ జనరల్ బర్టరక్ చేసిన సలుగురు ఉద్యోగులకు పరిహారం ఇవ్వాలని ఈ సంస్థ కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది

తొమ్మిదవ సాంస్కృతిక సంస్థ మహాసభకు అధ్యక్షునిగా భారత ప్రతినిధివర్గ నాయకుడైన శ్రీ ఆజాద్ పేరును అభ్యర్థిపత్రాల పరిశీలక సంఘం సూచించింది ఈ సూచనను సర్వసభ్య సమావేశం కరతాళధ్వనులతో ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ ఎన్నిక జరిగిన సమయంలో కారణాంతరాలవల్ల శ్రీ ఆజాద్ సభాస్థలిలో లేరు భారత ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుని అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె జి సయిది కృతజ్ఞత తెలిపారు

ఈ మహాసభ ఉపాధ్యక్షులుగా గ్రీస్, చెకోస్లొవేకియా, ఈక్వెడార్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, ఇండోనేషియా, ఇరాక్, లైబీరియా, పాకిస్తాన్, పోలియట్ యూనియన్, అమెరికా ప్రతినిధులను ఎన్నుకొన్నారు

అధ్యక్షులుగా శ్రీ ఆజాద్ ఎన్నికైనట్లు ప్రకటించగానే పశ్చిమజర్మనీ ప్రతినిధి డాక్టర్ వాల్టర్ హాల్ స్టీన్ అధ్యక్షపీఠం అలంకరించారు అంతకు పూర్వం అధ్యక్షులుగా ఉరుగ్వే ప్రతినిధి శ్రీ జలస్కీనో జవాలాముసిజ్ వ్యవహరించారు. శ్రీ ఆజాద్ సభాస్థలిలో లేనందువల్ల జర్మనీ ప్రతినిధి అధ్యక్షస్థానంలో కూర్చున్నారు.

ఈ మహాసభ మరో నాలుగు ఇతర సంఘాల అధ్యక్షులను కూడా ఎన్నుకుంది స్వీడన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన భారతదేశంలోని ఆస్ట్రేలియా రాయబారి శ్రీమతి అల్వామిర్డాల్ ఈ సంఘ కార్యక్రమ నిర్వహణ సంఘానికీ, ఆస్ట్రేలియా ప్రతినిధి శ్రీ గార్డీనర్ జేవిస్ పరిపాలనా నిర్వహణ సంఘానికీ, జపాన్ ప్రతినిధి శ్రీ ఆకిరామత్సూ కార్యయోజనా పరిశీలక సంఘానికీ, ఫిలిప్పైన్స్ ప్రతినిధి డాక్టర్ కాగ్విల్లార్, కార్యక్రమ, బడ్జెట్ సలహా సంఘానికీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు

పై అధ్యక్షులపేర ఎన్నికైన కార్యనిర్వాహక వర్గం సూచించింది మూడోసారి సర్వసభ్య సమావేశం జరిగే ముందు అధ్యక్షులు పరిశీలక సంఘం సమావేశమై పై పదవులకు ఆయా అధ్యక్షుల పేరును సూచించింది దీనివి సర్వసభ్య సమావేశం ఆమోదించింది రేపు ఉదయం జరిగే సర్వసభ్య సమావేశంలో మామూలు కార్యక్రమం పై చర్చ జరుగుతుంది

రెండు సంవత్సరాలక్రితం ఈ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ లూథర్ ఎవాన్స్ సలుగురు ఉద్యోగులను పదవులనుండి తొలగించారు వీరికి పరిహారం ఇవ్వాలని కార్యనిర్వాహక సంఘం తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా తొమ్మిది నుండి ఓటు చేశారు. ప్రతికూలంగా ఎవ్వరూ ఓటు చేయలేదు. కాని ఎనిమిదిమంది తటస్థంగా ఉన్నారు. ఉద్యోగాలనుండి తొలగించిన వారిని తిరిగి పదవులలోనికి తీసుకోవాలన్న విషయంపై కార్యనిర్వాహకవర్గం ఓటింగు తీసికోలేదు. ఈ ఉద్యోగుల తొలగింపుపై డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఇవాన్స్ మాట్లాడుతూ కొంతమంది భావిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వ సలహాపై ఈ తొలగింపు జరగలేదనీ, డైరెక్టర్ సలహాపై తానే ఈచర్య తీసికొన్నానని, ఇందులో తాను అధికారదుర్వినియోగం చేసింది ఏమీ లేదనీ అన్నారు.

తొలగించిన వారిని తిరిగి పదవులలోనికి తీసికోవాలని రష్యా ప్రతినిధి శ్రీ వాకెమొనోవ్, మరికొంతమంది కోరారు. ఇలాంటి విషయాలలో ఇక ముందు తీసికోవలసిన పద్ధతిని కార్యనిర్వాహకవర్గం పరిశీలిస్తుందని అధ్యక్షుడు శ్రీ ఎ. యల్. మొదలియార్ చెప్పారు.

పదవులనుండి తొలగించిన సలుగురికీ ఈ నెల 15వ తేదీ వరకూ చెల్లించవలసిన మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. శ్రీ డూపేర్‌కు 11,815 డాలర్లు, శ్రీ లెప్‌కు 10,189 డాలర్లు, శ్రీమతి బిల్ కాక్స్‌కు 11,582 డాలర్లు, శ్రీమతి బెర్న్‌స్టీన్‌కు 5,596 డాలర్లు చెల్లించవలసి ఉంది. శ్రీమతి బెర్న్‌స్టీన్ మినహా తక్కిన ముగ్గురూ డైరెక్టర్ జనరల్ ఉత్తర్వులపై విద్యా సాంస్కృతిక సంఘం విచారణ సంఘానికీ, అంతర్జాతీయ కార్మిక సంస్థకూ అప్పీలు చేశారు. కార్మిక సంస్థ ఈ విషయాలను పరిశీలించడానికి గల హక్కును అంతర్జాతీయ న్యాయస్థానంలో ప్రశ్నించారు. కాని న్యాయస్థానంలో ఉద్యోగులకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు వీరిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోడానికి నిరాకరిస్తూ కార్య నిర్వాహక సంఘానికి డైరెక్టర్ జనరల్ తెలిపారు వీరికి సుమారు అరవై వేల డాలర్ల పరిహారం తీయడానికి అంగీకరించారు దీనిలో మూడోవంతును ఇదివరలో చెల్లించారు

ఈ ఉద్యోగుల తొలగింపు ప్రాన్సు ప్రతినిధి కూడా అభ్యంతరం చెప్పారు తప్పు తెలిసినవారిని ఇప్పుడైనా పరిదిద్దుకోవలసిందనీ, అంతర్జాతీయ న్యాయసూత్రం ఇచ్చిన తీర్పు కారణంగా పోయిన పదవులను నిలబెట్టుకోవడానికైనా వీరిని చేర్చుకోవలసి ఆయన అన్నారు

అనంతరం కార్యనిర్వాహకవర్గం పరిశీలించిన కార్యక్రమాన్ని సర్వసభ్య సమావేశం ఆమోదించింది. ఈ సంఘంలో నైనా ప్రతినిధిగా కొనసాగుతూ ప్రతినిధి పదవి ఉండాలని అర్హతల నిర్ణాయక సంఘం చేసిన సూచనను కూడా ఆమోదించారు జాతీయ నైనా ప్రతినిధి విషయ పరిశీలనను వాయిదా వేయడాన్ని తీర్మానానికి అనుకూలంగా 81, ప్రతికూలంగా 16 ఓట్లు వచ్చాయి. పట్టుకొండ్రుమంది తటస్థంగా ఉండిపోయారు.

కామన్వెల్తు విశ్వవిద్యాలయం

డిశంబరు 31 న లాహోర్‌లో సమావేశం

ఢాకా, నవంబరు 7 కామన్వెల్తు విశ్వవిద్యాలయ ప్రతినిధుల సమావేశం డిశంబరు 31 న లాహోర్‌లో జరుగుతుందని పాకిస్తాన్ విశ్వవిద్యాలయాల సంఘాధ్యక్షుడు డాక్టర్ జహూరీ ప్రకటించారు ఈ సమావేశాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా ప్రారంభిస్తారు. ఈ ప్రతినిధుల సమావేశం పాకిస్తాన్‌లో జరగడం ఇదే ప్రథమం.

ఈ సమావేశానికి డాక్టర్ జహూరీ అధ్యక్షత వహిస్తారు. బ్రిటన్, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇతర కామన్వెల్తు దేశాల విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, ఆచార్యులు పాల్గొంటారు అమెరికా విశ్వవిద్యాలయ సంఘాధ్యక్షుని తమ ప్రతినిధిని పంపనుని కూడా కోరారు. ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది

ఉద్యోగుల క్రమశిక్షణ వ్యవహారాలన్యాయస్థానం

హైదరాబాదు, నవంబరు 8: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణ నిబంధనల ఉల్లంఘన వ్యవహారాల విచారణ న్యాయస్థానాన్ని ఇప్పుడు కాంపలి స్టేషనుకు ఎదురుగా ఉన్న భవనానికి మార్చారు శ్రీ డి ఆర్ సంకటేశ అయ్యర్ ఈ న్యాయస్థానానికి అధ్యక్షుడు

ఈజిప్టు ఇజ్రేల్ యుద్ధం ఆపటానికి తాము దాడి సాగించారట

ఇక విరమిస్తున్నామని కామన్సు సభలో ఈడెన్ ప్రకటన

లండన్, నవంబరు 7: యుద్ధానికి దిగిన ఇజ్రేల్ ఈజిప్టులు ప్రస్తుతం యుద్ధం మానుకున్నవికాబట్టి ఇక బ్రిటన్ తన దండయాత్రను విరమించుకుంటున్నదని నిన్న రాత్రి కామన్సుసభలో ప్రధానమంత్రి శ్రీ ఆంతోనీ ఈడెన్ ప్రకటించాడు యుద్ధవిరమణ అర్ధరాత్రినుంచి అమలులోకి వస్తుందని శ్రీ ఈడెన్ చెప్పాడు. ఫ్రెంచి ప్రభుత్వ వైఖరికూడా ఇదేనని వెల్లడించాడు.

ఇజ్రేల్ ఈజిప్టులు రెండు రోజుల క్రితమే యుద్ధవిరమణ చేసిన సంగతి పాఠకులకు విదితమే పైగా బొంబాయిలో జరుగుతున్న ఆసియా సోషలిస్టు మహాసభలో మాట్లాడుతూ ఇజ్రేల్ మాజీ విదేశాంగ మంత్రి, తాము బ్రిటిష్ ఫ్రాన్సులు యుద్ధంలో తోడబడాలని ప్రాధేయపడలేదని వెల్లడించిన విషయం కూడా లోకానికి తెలుసును.

బ్రిటిష్ ప్రభుత్వపు నిర్ణయాన్ని ఐక్యరాజ్య సమితి కార్యదర్శికి తెలియజేసినట్లు కూడా శ్రీ ఈడెన్ చెప్పాడు

బేషరతు యుద్ధవిరమణకు, కొన్ని షరతులు న్నాయని శ్రీ ఈడెన్ ఇట్లా వివరించాడు: యుద్ధప్రాంతంలో సమితి నియమించే దళం, శాంతిపరమైనదై ఉండాలి"

"ఆ ప్రాంతంలో యుద్ధాన్ని ఆపాలని రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్ వ్రాసినలేఖ మాకు అందింది యుద్ధాన్ని ఆపకపోతే తాము దౌర్జన్యానికి దిగవలసివస్తుందని శ్రీ బుల్గానిన్ వ్రాశారు ఆ లేఖ మాకు చాలా విచారాన్ని కలిగించింది దానికి మా సమాధానం, 'మాకు శాంతియుత పరిష్కారం ముఖ్యంగానీ, రష్యాతో వాదోపవాదాలు కావు! పైగా మేము ఈజిప్టులో కలిగించామంటున్న నష్టాలు, రష్యాసేనలు హంగరీలో కలిగించిన నష్టాలకంటే చాలా తక్కువ. అటువంటిస్థితిలో బ్రిటిష్ ప్రభుత్వంపై విమర్శలకు దిగటం బట్టి అశాస్త్రీయ వైఖరి అవుతుంది. ఇదే రష్యకు మా సమాధానం"

సూయజ్‌ను బాగు చేస్తామనే మిష!

"సూయజ్ కాలువ ప్రపంచానికి చాలా ముఖ్యమైనది దానికి కలిగిన అవరోధాలను తొలగించి వేయడానికి బ్రిటిష్ ఫ్రెంచిసైన్యాలు పూనుకుంటాయి ఇక రాబోయే కొద్ది రోజుల్లో, అక్కడి పర్యవేక్షణ జరపవలసిన అంతర్జాతీయ దళ నిర్మాణం పైన తగు చర్చలు జరుగుతాయి బ్రిటిష్ ఫ్రెంచిదళాలు చర్యకు దిగినా యనే స్మృతి బాగా కలిగినదాన్నాతి, ఈ జరు ఇజ్రేల్ దండయాత్రలు అక్కడి కక్కడే పరిమితమైనాయి. బ్రిటన్, ఫ్రాన్సులు ఈ చర్యకు దిగనిదే, ఐక్యరాజ్య సమితి తగు పరిష్కార మార్గాలను అవలంబించేది కాదు ఇప్పుడు పరిష్కారానికి దోవ ఏర్పడింది"

అర్థం కాని సత్సంకల్పాలు

"ఈ సమస్య పరిష్కారోన్ముఖం అయినంతనే, మన కామన్వెల్తు మిత్రులకు అమెరికాకు మన సత్సంకల్పాలు విదితమవుతాయి. ఈ అందోళనకర పరిస్థితి నుంచి బయట పడిన తర్వాత ఐక్యరాజ్య సమితికి ఇలాటి అంతర్జాతీయ సమస్యలను సరిగా పరిష్కరించటానికి తగు స్థానము కలిగినట్లు ఋజువవుతుంది వాస్తవానికి, ఐక్యరాజ్య సమితికి లభించే నైతికబలం మాత్రమే ప్రపంచ సమస్యలకు పరిష్కార శక్తిగా పరిణమించదని కూడా అందరికీ విదితమై ఉండాలి మనం తీసుకున్న చర్య ఫలితంగా, సమితి తన ధర్మాలను నిర్వర్తించడానికి తగు శక్తితో ప్రవర్తించ గలిగింది-అది ప్రపంచ శాంతికి ఎంతో ముఖ్యమయినది అవుతుంది"

బ్రిటిష్ సైన్యాలు ముందుకు కదలవు!

కార్మిక పక్ష నాయకుడు శ్రీ గెయిట్ స్కెల్, ఇక సూయజ్ సమస్యా పరిష్కారానికి ఈజిప్టు పక్షం కాలాన్ని స్వీకరిస్తారా అని, ఇక బ్రిటిష్ సైన్యాలు ఈజిప్టుప్రాంతంలో దిగవు గదా అని అడిగారు

శ్రీ ఈడెన్, అంతర్జాతీయ పరిశీలకులపై తాము తుణ్ణంగా ఆలోచనలు జరిపివామనీ, ఇక బ్రిటిష్ సైన్యాలు ముందుకు కదలవనీ చెప్పాడు.

శ్రీ గెయిట్ స్కెల్ ఇలాప్రసంగించారు. మనం మన మిత్రుల అభిమతాలకు అనుగుణంగా ప్రవర్తించి, వారి అభిప్రాయాలను నిలుపుకోవాలి సూయజ్‌లో ఉన్న విదేశ(ప్రముఖులు, అరబ్ రాజ్యాలకు రష్యానుంచి సైనిక ఆర్థిక సహాయం లభిస్తుందని చెప్పున్నారు పైగా ఆ దేశాలు రష్యను అరబ్ సైన్యాలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సైనికులుగా కూడా వెళ్ళవచ్చును"

నాసర్ ప్రతిష్ఠ పెరిగింది

బ్రిటిష్ ప్రభుత్వం పాల్గొంచిన దండయాత్ర ఫలితంగా నాసర్ ప్రతిష్ఠ ఇనుమడించింది అని బ్రిటిష్ మాజీ ప్రధాని శ్రీ అట్లీ అన్నారు. అట్లీ దంపతులు నేడు భారత పాకిస్తాన్లలో పర్యటనను ముగించుకొని వచ్చారు.

పాకిస్తాన్లో తమ పర్యటనను అనుసరించి ప్రకారం పాల్గొంటానికి వీలు లేకపోయిందనీ, బ్రిటిష్ వ్యతిరేక వైఖరి ప్రబలం అవుతూ ఉండడంవల్ల తాము పాక్ ప్రభుత్వ సలహా ప్రకారం, పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చిందని శ్రీ ఈడెన్ చెప్పారు "నాసర్ అంటే అనేకులకు ఇష్టం లేదు కానీ బ్రిటిష్ చేసిన దండయాత్ర ఫలితంగా, నాసర్ ఇస్లాం మత ఉద్ధారకుడుగా పరిణమించాడు. మన మిత్రులందరూ ఈ సందర్భంలో మనలను అపకీర్తిముంగొంటున్నారు" అని శ్రీ అట్లీ వెల్లడించారు

భారత ఆర్థికాభివృద్ధి ప్రపంచానికి మంచిది

విదేశాలు సహాయం చేయాలని బ్రిటిష్ ప్రతినిధి ప్రకటన

కలకత్తా, నవంబరు 6 భారతదేశ ద్వితీయ ప్రణాళిక ప్రపంచ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని విదేశాలు సహాయం చేయాలనీ, ఆర్థికాభివృద్ధి రంగంలో భారతదేశం మహాతర కృషి సాగిస్తోందనీ ద్వితీయ ప్రణాళికను ఒక కొలబోలుగా పరిశీలించిన బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారు శ్రీ రాబర్ట్ హాల్ తెలిపారు.

భారత గణాంకసంస్థ (స్టేటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్) ఆహ్వానంపై ఈనాడు కలకత్తాలో భారత ద్వితీయ ప్రణాళికపై సెమినారు జరిపారు. భారతదేశంలో ఆర్థికపరిస్థితి పై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బాక్ తెలిపిన అభిప్రాయం వ్యక్తీకరణ మేనని, ఆర్థికాభివృద్ధిని ఒక దృక్పథంతో ఆయన పరిశీలించారనీ శ్రీ రాబర్ట్ అన్నారు

"విదేశాలన్నీ పూర్తిగా భారతదేశ ద్వితీయ ప్రణాళికకు సహాయం చేయాలి ప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా ఈసహాయం ఎంతో అవసరం ఈ ప్రణాళికలో కొన్ని మితిమీరిన ఆశలున్నాయి. కాని ఇదికూడా ఒకందుకు మంచిదే. ఆర్థికాభివృద్ధి రంగంలోను, జీవనప్రమాణాన్ని అభివృద్ధి చేయడంలోను భారతదేశం మహాతర కృషి సాగిస్తోంది ఢిల్లీలో ప్రణాళికా సంఘ సభ్యులతో సంప్రదించాలనీ, ఆర్థికాభివృద్ధికి భారత ప్రభుత్వం చేస్తున్న కొన్ని ప్రయోగశాలలను పరిశీలించాలనీ అనుకుంటున్నాను"

"పశ్చిమ బెంగాలు స్వేచ్ఛా వ్యాపారానికి అనుగుణమైన ఒడంబడికను చేసికోవడం అన్నది వివిధ కామన్వెల్తు దేశాలకు సంబంధించింది. ఇందుకు అంగీకరించేదీ, లేనిదీ బ్రిటన్ చెప్పాలి ఈ మార్పు ఆదరణలో పెట్టడం ఎంతైనా అవసరం. ఎంగుచేతనంటే బ్రిటన్, ఇతర కామన్వెల్తుదేశాలమధ్య ఇప్పటికే వాణిజ్యం ఎంతో విరివిగా సాగుతోంది. తమలోతాము స్వేచ్ఛా వ్యాపారం చేసికోవాలని మొదట ఫ్రాన్సు, ఇటలీ, పశ్చిమజర్మనీ, బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్ దేశాలు సూచించాయి వ్యవసాయోత్పత్తులను మినహాయించి, పారిశ్రామిక వస్తువుల వ్యాపారాన్ని ఇంకా కొన్ని దేశాలకు వ్యాప్తిచేసి, ఈ స్వేచ్ఛా వ్యాపార సూచనను విస్తృతం చేయాలని బ్రిటన్ కోరింది" అని శ్రీ రాబర్ట్ తెలిపారు.

ఢిల్లీ నవంబరు 7. సమితి విద్యా సాంస్కృతిక సంస్థలో సభ్యులుగా మొరాక్కో, టునీషియా దేశాలను చేర్చుకొనడానికి ఈసంఘం అంగీకరించింది.

సమితి ధిక్కారకులపై ఆంక్షలు విధించాలి

ఆసియా సోషలిస్టు మహాసభ తీర్మానం

బొంబాయి, నవంబరు 6: సమితి నిర్ణయాలను ధిక్కరించినవారిపై ఆంక్షలను విధించడానికీ, ఇతర తీవ్రచర్యలు తీసికొనడానికీ ఏమీ సంకోచించకూడదని ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేస్తూ ఈ రోజు రాత్రి జరిగిన అత్యవసర సమావేశంలో ఆసియా సోషలిస్టు మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది

పశ్చిమాసియా ప్రాంతంలోని తీవ్ర పరిస్థితిపై సంప్రదించడానికి ఈ రాత్రి ఎనిమిదిగంటలకు ఈ మహాసభ ప్రత్యేక సమావేశాన్ని అధ్యక్షుడు శ్రీ బాన్వే ఏర్పాటుచేశారు.

పశ్చిమాసియాలోని తీవ్రపరిస్థితికి ఆందోళన తెలియజేస్తూ అంతర్జాతీయ పరిస్థితిని కల్లోలపరచే వాతావరణం ప్రబలిందనీ, ఇందువల్ల మానవజాతి నాశనం కాకలదనీ వీరు హెచ్చరించారు.

"ఈ విషమపరిస్థితినుండి మానవజాతిని రక్షించడానికి ఒకేఒకమార్గం శిరస్సాంగం ప్రపంచ దేశాలన్నీ పరిస్థితిని అవగతంచేసికొని పరిణతిగా ప్రవర్తించి, తిరిగి శాంతిని నెలకొల్పాలి ఐక్యరాజ్య సమితి నిర్ణయాలను అందరూ శిరసావహించి, ఆచరణలో పెట్టాలి ప్రస్తుత పరిస్థితుల్లో ఏరోప్లేనుగా ఐక్యరాజ్యంకూడా శోకస్థంకలుగకేసికొంటే, ఇక భవిష్యత్తు ఏమిటి అన్నది ఊహించడానికి వీలుఉండదు. మానవ ప్రపంచయుద్ధ సూచనలను అరికట్టాలంటే ఐక్యరాజ్య సమితి తన అధికారాన్ని పూర్తిగా వినియోగించాలి సమితి నిర్ణయాలను ధిక్కరించిన వారిపై ఎలాంటి చర్య నైనా తీసికొనడానికి వెనుదీయకూడదు ఆంక్షలను ప్రయోగించివారే పరిస్థితిని అదుపులో పెట్టవలసిందే ప్రస్తుత విషాద పరిస్థితుల్లో సమితిని తోసి రాజంటే, ప్రపంచశాంతం తప్పక గత్యంతరం లేదు." అని విడుదల విజ్ఞప్తిలో పేర్కొన్నారు ఈ విషయాన్ని సమితి అధ్యక్షునకూ అన్ని దేశాల ప్రధాన మంత్రులకూ పంపించారు.

అగ్రరాజ్యాలు సమావేశం కావాలని జపాన్ సూచన

అంతర్జాతీయ పరిస్థితి పరిశీలనకు జనీవాలో జరిగినట్లు అగ్రరాజ్యాలు సమావేశం కావాలనీ, పరిస్థితి ఇంకా వీరి అధీనంలోనే ఉందనీ జపాన్ ప్రతినిధి సూచించారు.

ఈ సమావేశాన్ని బర్మా ప్రధాని ఒక్క అరగంట వ్యవధితో ఏర్పాటు చేశారు. తీసుకునే మహాసభ కార్యవర్గం సమావేశమై, ప్రతిపాదించ వలసిన తీర్మానాన్ని గురించి చర్చలు జరిగాయి ఈ సంఘ ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు ఆసియా సోషలిస్టు నాయకులుగా ఈ పరిస్థితిని అగుపులోనికి తీసికొని జరిపే ప్రయత్నం ఏదో ఒకటి చేయాలని శ్రీ బాన్వే హెచ్చరించారు

తీర్మానాన్ని భారత ప్రజాసోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ అశోక్ మెహతా ప్రతిపాదిస్తూ ఈ విషాద సమయంలో ఈ సమావేశం చేసే విజ్ఞప్తి తక్కిన దేశాలు పాటించగలవని ఆశిస్తున్నామన్నారు.

సింహళ ప్రభుత్వ కార్మిక మంత్రి తీర్మానాన్ని సమర్థిస్తూ ఇది శాంతిపులకు పరుగుయం కాదనీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పూనుకోవాలనీ, ఇరువర్గాల శత్రుత్వాన్ని అంధకార బంధురం చేయడానికి ప్రయత్నించరాదనీ అన్నారు. గుర్రాక్రమణదారుల చర్యలను అణచడానికి పూనుకొనవలసిన రష్యా ఎలాంటి సమర్థనతో ప్రకటించినా, దీనివల్ల పరిస్థితి లో మెరుగుకాకపోగా, ప్రపంచ శాంతిమే సంభవించగలదనీ, ఇందువల్ల పరిస్థితిని అదుపులోనికి తీసికొని రావడానికి ప్రతివారు ప్రయత్నించాలనీ ఆయన అన్నారు.

అనంతరం ఈ తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.





కామరాజ్ నందిత ఋగ్వేదత్తి శర్మ, వైద్య వాచస్పతి ప్రవంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కవి పెట్టబడిన ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

* విశాఖపట్నం *

ప్రతినెల 10 మం॥ 2 నుండి సా॥ 7-30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు. ఫోన్ : 682

1 * రాజమండ్రి *

ప్రతినెల 11-వ తేదీ (ఉ॥7 30 నుండి సా॥ 6వరకు) శాంతి నివాస్ ఫోన్:22-A

* విజయవాడ-2 *

ప్రతినెల 12 తేదీ, వెలికంపోలీలో, సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్ : 286

1 * గుంటూరు *

ప్రతినెల 13-వ తేదీ. ఉడిపి శ్రీ కృష్ణ భవన్ వేపేరి రోడ్డు ఫోన్ : 181

2 * మదరాసు *

ప్రతినెల 14, 15 అంబాసిడర్ హోటల్-151 మౌంట్ రోడ్. ఫోన్ : 86923

హైదరాబాదు

ప్రతి నెల29 తేదీ, శాక్ మహాలీ హోటలింగ్ కోఠీరోడ్ ఫోన్: 5591

సంప్రదింపు వేళలు ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలతప్పకుండుటకు వినమానంలో వెళ్లుడుడు

"నవరత్న కల్ప" వాడండి.

వజ్రాలు మాణిక్యాలు ముత్యాలు పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులుపగైరా తొమ్మిది విలువగలరాళ్లు కలవినది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు పోదకాలు, భగందరము, పొట్ల, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం దీర్ఘవ్యాధులు మాత్రవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది ఉచిత లిటరేచరుకు కేంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams 'Navratn'

కామర్, గజ్జి మరియు దురదలకు
ఆంధ్రదేశానికి ఏజెంట్లు:
ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
విజయవాడ - 3. RPC

Printed and Published for Nageswara Rao states (private) Ltd by S Ka[illegible] Krishna at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St Madras-1, Editor S. Sambha Prasad.